## గల్ఫ్ దేశాలపై ఇరాన్ భీకర దాడులు...
# కువైట్, సౌదీలలో ఉద్రిక్తత

ఢిల్లీ: గల్ఫ్ దేశాలపై ఇరాన్ చేస్తున్న దాడులు తీవ్రరూపం దాల్చాయి. ఆదివారంతో ఈ ప్రాంతీయ యుద్ధం రెండో వారంలోకి అడుగుపెట్టింది. కువైట్, సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ దేశాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ మరోసారి క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. దీంతో గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ మేఘాలు మరింత దట్టంగా కమ్ముకున్నాయి. కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయంలోని ఇంధన ట్యాంకులే లక్ష్యంగా శత్రు డ్రోన్లు చొరబడ్డాయని ఆ దేశ సైన్యం వెల్లడించింది. వీటిని అడ్డుకునే క్రమంలో పడిన శకలాల వల్ల కొన్ని పౌర నివాసాలకు నష్టం వాటిల్లింది. ముందుజాగ్రత్త చర్యగా కువైట్ నేషనల్ ఆయిల్ కంపెనీ ముడి చమురు ఉత్పత్తిని తగ్గించింది. ఇక సౌదీ అరేబియాలో రాజధాని రియాద్‌లోని దౌత్య కార్యాలయాలు, అమెరికా బలగాలున్న 'ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్ బేస్' లక్ష్యంగా వచ్చిన 15 డ్రోన్లు, 3 బాలిస్టిక్ క్షిపణులను గాల్లోనే ధ్వంసం చేసినట్లు సౌదీ రక్షణ శాఖ తెలిపింది. ఖతార్‌పై ప్రయోగించిన 12 క్షిపణులను కూడా విజయవంతంగా అడ్డుకున్నారు. దుబాయ్ విమానాశ్రయం పరిసరాల్లో గుర్తుతెలియని వస్తువును కూల్చివేయడంతో, విమానాశ్రయాన్ని కాసేపు మూసివేశారు. ఆకాశంలో జరిగిన ఈ ఇంటర్‌సెప్షన్ వల్ల రాలిన శకలాలు తగిలి ఒక పాకిస్థాన్ జాతీయుడు మరణించాడు. ఈ పరిణామాలపై యూఏఈ అధ్యక్షుడు మహమ్మద్ బిన్ జాయెద్ స్పందిస్తూ.. "ప్రస్తుతం ఎమిరేట్స్ యుద్ధంలో ఉంది, దీని నుంచి మనం మరింత బలంగా బయటపడతాం" అని జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఫిబ్రవరి 28న యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు 221 బాలిస్టిక్ క్షిపణులు, 1300కు పైగా డ్రోన్లను గుర్తించినట్లు యూఏఈ రక్షణ శాఖ తెలిపింది. ఇకపై దాడులు చేయబోమని ఇరాన్ అధ్యక్షుడు గల్ఫ్ దేశాలకు క్షమాపణలు చెప్పినప్పటికీ, ఆ దేశ జ్యుడీషియరీ చీఫ్ మాత్రం శత్రువుల స్థావరాలపై దాడులు కొనసాగుతాయని హెచ్చరించడం గమనార్హం. గల్ఫ్ దేశాలకు అమెరికా మిత్రదేశం కావడం, అక్కడ అమెరికా సైనిక స్థావరాలు ఉండటంతో యూఏఈపై ఇరాన్ ఎక్కువగా గురిపెట్టినట్లు తెలుస్తోంది.

## బెంగాల్ యువతకు దీదీ బంపర్ ఆఫర్ 10వ తరగతి
## పాస్ అయితే చాలు.. నెలకు రూ.1,500 భృతి!

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న వేళ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఓ కీలకమైన ఎన్నికల హామీని ప్రకటించారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతను ఆకట్టుకునే లక్ష్యంతో 'యువశక్తి' అనే కొత్త పథకాన్ని ఆమె తెరపైకి తెచ్చారు. ఈ పథకం కింద అర్హులైన యువతీ యువకులకు నెలకు రూ.1,500 చొప్పున నిరుద్యోగ భృతి అందిస్తామని తెలిపారు. 2026 ఎన్నికల్లో గెలిచి, వరుసగా మూడోసారి (హ్యాట్రిక్) అధికారాన్ని నిలబెట్టుకోవాలని మమతా బెనర్జీ పట్టుదలతో ఉన్నారు. ఇందులో భాగంగానే పదో తరగతి ఉత్తీర్ణులై, ప్రస్తుతం ఎలాంటి ఉపాధి లేకుండా ఉన్న యువతకు ఈ ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా ఈ మొత్తాన్ని జమ చేయనున్నారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగ యువతకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని వారికి ప్రయోజనం చేకూర్చనుందని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రభుత్వం భావిస్తోంది.

ప్రతిపక్షాల విమర్శలు

ఇప్పటికే పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న టీఎంసీ, ఇప్పుడు నేరుగా నగదు బదిలీ పథకాన్ని ప్రకటించడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పథకం అమలుకు బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. అయితే, మమత ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతిపక్ష బీజేపీ తీవ్రంగా విమర్శిస్తోంది. కేవలం ఓట్ల కోసమే టీఎంసీ ఇలాంటి తాయిలాలు ప్రకటిస్తోందని, ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై మరింత భారం మోపుతుందని ఆరోపించింది.

## తమిళనాడులో పొత్తుల రాజకీయం..
# విజయ్ పార్టీకి ఎన్డీయే ఆహ్వానం

తమిళనాడు: తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల వేడి అప్పుడే మొదలైంది. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ కీలక వ్యాఖ్యలు చేసింది. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ... అన్నాడీఎంకే సారథ్యంలోని ఎన్డీయే కూటమిలో చేరాలని బీజేపీ ఆహ్వానించింది. డీఎంకే వ్యతిరేక ఓట్లు చీలిపోకుండా ఉండేందుకే ఈ ప్రతిపాదన చేస్తున్నామని స్పష్టం చేసింది. ఈ మేరకు తమిళనాడు బీజేపీ అధికార ప్రతినిధి ఏఎన్ఎస్ ప్రసాద్ ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని ఆయన అన్నారు. శాంతిభద్రతల వైఫల్యం, నిత్యావసరాల ధరల పెరుగుదల, అవినీతి ఆరోపణల వంటి అంశాలతో ప్రజలు విసిగిపోయారని పేర్కొన్నారు. ఈ వ్యతిరేకతను గమనించే డీఎంకే.. తన కూటమిని విస్తరించేందుకు ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఇటీవల డీఎండీకేకు రాజ్యసభ సీటు కేటాయించడంపై డీఎంకే కూటమిలోని వీసీకే, వామపక్షాల వంటి పాత మిత్రపక్షాలు అసంతృప్తితో ఉన్నాయని ప్రసాద్ తెలిపారు. ఈ నేపథ్యంలో, డీఎంకేకు వ్యతిరేకంగా ఉన్న రాజకీయ శక్తులన్నీ ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. విపక్షాలు విడివిడిగా పోటీ చేస్తే అది అధికార పార్టీకే మేలు చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. డీఎంకేను అధికారంలోకి రాకుండా నిలువరించడమే విజయ్ లక్ష్యమైతే, ఆయన ఎన్డీయే కూటమిలో చేరడం ఉత్తమమని ప్రసాద్ సూచించారు. ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు తమిళనాడులోని రాజకీయ పరిస్థితులను, గత ఎన్నికల సరళిని జాగ్రత్తగా అంచనా వేసుకోవాలని విజయ్‌కు హితవు పలికారు. 2026 అసెంబ్లీ ఎన్నికలు రాష్ట్రానికి చాలా కీలకమని, డీఎంకేకు వ్యతిరేకంగా 'ఐక్య ప్రజాస్వామ్య ప్రత్యామ్నాయం' కోసం అన్ని పార్టీలు కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మహిళా సాధికారతే లక్ష్యం
## మహిళా దినోత్సవం వేళ సీఎం చంద్రబాబు సందేశం

అమరావతి: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలోని మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించడం ద్వారా ప్రారంభమైన మహిళా సాధికారత ప్రస్థానం, నేడు వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే స్థాయికి చేరుకుందని ఆయన పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతే లక్ష్యంగా తమ కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని సీఎం వివరించారు. ప్రధానంగా 'తల్లికి వందనం', 'స్త్రీ శక్తి' పేరుతో ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, 'దీపం-2' ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు, మరియు వితంతువులకు 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల వంటి పథకాలు మహిళలకు అండగా నిలుస్తున్నాయని చంద్రబాబు తెలిపారు. ఉద్యోగ కల్పనలోనూ మహిళలకు పెద్దపీట వేసామని, మెగా డీఎస్సీ ద్వారా 7,955 మంది మహిళలకు టీచర్ ఉద్యోగాలు, 993 మందికి కానిస్టేబుల్ ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. అలాగే అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలకు గ్రాట్యుటీని అమలు చేస్తున్నట్లు గుర్తుచేశారు. రాష్ట్రంలో 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయడమే తమ లక్ష్యమని, ఇందులో భాగంగా ఇప్పటికే లక్ష మందిని మైక్రో, ఎంఎస్ఎంఈ ఎంట్రప్రెన్యూర్లుగా మార్చామని సీఎం పేర్కొన్నారు. మహిళల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యమిస్తూ, కేంద్ర ప్రభుత్వ సహకారంతో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు ఉచిత వ్యాక్సిన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మహిళల భద్రత, గౌరవం, స్వేచ్ఛ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ దిశగా మరిన్ని విజయాలు సాధించేందుకు అందరి సహకారం కావాలని చంద్రబాబు ఆకాంక్షించారు.

## ఆకాశంలో సగం కాదు... నింగీ నేలా మీరే
## మహిళలకు నారా లోకేశ్ శుభాకాంక్షలు

అమరావతి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ రాష్ట్ర మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం సోషల్ మీడియా వేదికగా మహిళల త్యాగాలను, శక్తిని కొనిడుతూ ఓ ఆసక్తికరమైన సందేశాన్ని విడుదల చేశారు. "అమ్మా.. నీవు ఆకాశంలో సగం కాదమ్మా.. నింగీ నేలా నీవే. ఈ సృష్టి మీది.. మా జన్మ మీది" అంటూ మహిళల ప్రాధాన్యతను లోకేశ్ గొప్పగా వర్ణించారు. అమ్మ, భార్య, సోదరి, కుమార్తె, పిన్ని, మరదలు ఇలా ప్రతి రూపంలోనూ మనల్ని కంటికి రెప్పలా కాపాడే మాతృమూర్తులందరికీ వందనాలు సమర్పించారు. ఈ సందర్భంగా తన కుటుంబం, పార్టీ మహిళల కోసం చేసిన కృషిని లోకేశ్ గుర్తుచేశారు. మహిళలను గౌరవించాలనే నైతిక విలువలను తన తల్లి చిన్నప్పుడే నేర్పించారని, దివంగత ఎన్టీఆర్ ఆడపడుచులకు ఆస్తిహక్కు కల్పిస్తే.. తన తండ్రి చంద్రబాబు డ్వాక్రా సంఘాలతో మహిళా సాధికారతకు బాటలు వేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్డీయే కూటమి ప్రభుత్వం 'స్త్రీ శక్తి', 'తల్లికి వందనం' వంటి పథకాల ద్వారా మహిళలకు అండగా నిలుస్తోందని, ఇంటికో మహిళా పారిశ్రామికవేత్తను తయారు చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. భావితరాల్లో మహిళల పట్ల గౌరవం పెంచేందుకు విద్యావ్యవస్థలో కీలక మార్పులు చేశామని లోకేశ్ వెల్లడించారు. నైతిక విలువల సలహాదారుగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావును నియమించి, వారి సూచనలతో పాఠ్యాంశాల్లో మార్పులు చేసినట్లు చెప్పారు. పాఠ్యపుస్తకాల్లో స్త్రీ, పురుషులను సమానంగా చూపే చిత్రాలనే ముద్రించామన్నారు. సమాజంలో తరచూ వినిపించే "ఆడపిల్లలా ఏడవొద్దు", "గాజులు తొడుక్కోలేదు", "చీర గాజులు పంపిస్తా" వంటి మాటలు ఎవరు మాట్లాడినా తప్పేనని ఆయన స్పష్టం చేశారు. అలాగే సినిమాలు, వెబ్ సిరీస్‌లలో మహిళలను కించపరిచే భాష, సన్నివేశాలు ఉండకూడదని తాను పోరాడుతున్నట్లు చెప్పారు. అన్ని రంగాల్లో దూసుకుపోతున్న మహిళామూర్తుల సహనానికి, శక్తికి లోకేశ్ పాదాభివందనం చేశారు.

## చిరంజీవి తదితరులకు అభినందనలు
# తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం 2025 సంవత్సరానికి గాను ప్రకటించిన స్పెషల్ ఫిల్మ్ అవార్డుల విజేతలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. సినీ రంగంలో విశేష కృషి చేసిన పలువురు ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులకు ఈ పురస్కారాలు దక్కడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అవార్డులకు ఎంపికైన వారందరికీ సీఎం తన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఏడాది ప్రకటించిన అవార్డుల్లో ప్రతిష్ఠాత్మక ఎన్టీఆర్ జాతీయ సినీ పురస్కారానికి మెగాస్టార్ కొణిదెల చిరంజీవి ఎంపిక కాగా.. పైడి జయరాజ్ అవార్డుకు విలక్షణ నటుడు కమల్ హాసన్ ఎంపికయ్యారు. అలాగే అక్కినేని నాగేశ్వరరావు ఫిల్మ్ అవార్డుకు సహజనటి జయసుధ ఎంపికయ్యారు. దర్శక దిగ్గజం సింగీతం శ్రీనివాసరావుకు బీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డు, సీనియర్ నిర్మాత అశ్వినీదత్‌కు నాగిరెడ్డి – చక్రపాణి అవార్డు దక్కాయి. ప్రజా సమస్యలను తన సినిమాల ద్వారా ప్రతిబింబించే ఆర్ నారాయణమూర్తికి టీఎల్ కాంతారావు ఫిల్మ్ అవార్డు, రమేష్ ప్రసాద్‌కు రఘుపతి వెంకయ్య అవార్డు, ప్రముఖ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజకు సి.నారాయణరెడ్డి ఫిల్మ్ అవార్డు లభించాయి. తెలుగు సినిమా ఖ్యాతిని పెంచిన ఈ ప్రముఖులందరికీ ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

## త్వరలోనే తెలంగాణలో
# ఉచిత స్కూటీలు




చదువుకునే ఆడబిడ్డల ప్రయాణ కష్టాలను తీర్చడంతో పాటు, వారిని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం తరపున ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీలను పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. ప్రజాభవన్‌లో ఘనంగా జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సీఎం.. మహిళా సాధికారతకు సంబంధించి పలు కీలక నిర్ణయాలను వెల్లడించారు. ఎన్నికల హామీ మేరకు... త్వరలోనే ఈ ఉచిత స్కూటీల పథకాన్ని అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని, డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు, గృహలక్ష్మి పథకం ద్వారా సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు అందిస్తూ ఆర్థికంగా అండగా నిలుస్తున్నామని గుర్తు చేశారు. ఇప్పుడు విద్యార్థినులకు ఉచిత స్కూటీలు ఇవ్వడం ద్వారా వారి విద్యకు, స్వావలంబనకూ మరింత తోడ్పాటు లభిస్తుందని పేర్కొన్నారు.

హైదరాబాద్‌కు కాలుష్య విముక్తి

నగరాన్ని కాలుష్యరహితంగా మార్చేందుకు మరో భారీ నిర్ణయాన్ని సీఎం ప్రకటించారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దడంలో కాలుష్యమే పెద్ద అడ్డంకిగా మారిందని, ఇది నాన్ లివింగ్ సిటీగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే 2026 డిసెంబర్ నాటికి హైదరాబాద్‌లో 100 శాతం ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు. డిసెంబర్ 9వ తేదీలోపు నగరంలో డీజిల్ బస్సులు కనిపించవని, ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సులన్నింటినీ జిల్లాలకు తరలిస్తామని తెలిపారు. నగర ప్రజల కోసం ఏసీ ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడతామన్నారు. అంతేకాకుండా, నగరంలో తిరిగే పెట్రోల్, డీజిల్ ఆటోలను కూడా ఎలక్ట్రిక్ వాహనాలుగా మారుస్తామని చెప్పారు. ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేస్తే 'జీరో ట్యాక్స్' విధిస్తామని, ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను వెలుపలికి తరలిస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

మహిళా జర్నలిస్టులకు సత్కారం

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా మీడియా నిలుస్తోందని, ఆ వారధికి సారథులుగా ఉన్న మహిళా జర్నలిస్టులను సత్కరించుకోవడం సంతోషంగా ఉందని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ మహిళా జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు. వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన మహిళలకు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు డిజిటల్ కరెన్సీ రూపంలో కానుకలు అందజేశారు. రెండేళ్ల ప్రజాపాలనలో వచ్చిన మార్పులకు ఆడబిడ్డలే ప్రత్యక్ష సాక్షులని, తన ప్రభుత్వానికి వారే బ్రాండ్ అంబాసిడర్లని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు.

# మహిళాభివృద్ధి కోసం 'స్వయం' బ్రాండ్... నేనే అంబాసిడర్‌గా ఉంటా

సృష్టికి మూలం మహిళ అని, ప్రేమ, త్యాగం, కష్టానికి వారు ప్రతిరూపమని కొనియాడారు. తెలుగింటి ఆడబిడ్డలకు, దేశంలోని మహిళలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సీఎంగానే కాకుండా ఒక అన్నగా, తండ్రిగా ఆడబిడ్డలను ప్రోత్సహించి ఉన్నత స్థానాలకు తీసుకురావడానికి తన సర్వశక్తులూ ఒడ్డుతానని చంద్రబాబు హామీ ఇచ్చారు. 2019-24 మధ్య కాలంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని, దానివల్ల తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు తాను, మోదీ, పవన్ కల్యాణ్ కలిసి పేదలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని, డ్వాక్రా, మెప్మా సంఘాలకు పూర్వ వైభవం తీసుకురావడమే తమ ఆలోచన అని పునరుద్ఘాటించారు. మహిళలకు న్యాయం చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన అన్నారు. "మా ఆడబిడ్డలు తయారుచేసే వస్తువులకు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో 'స్వయం' బ్రాండ్‌ను ప్రారంభించాం. ఈ బ్రాండ్‌కు నేనే బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటాను. నాణ్యత, ప్యాకేజింగ్, టెక్నాలజీ వంటి అంశాల్లో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 84 లక్షల మందికి పైగా డ్వాక్రా సభ్యులున్నారు. వారందరినీ ఆర్థికంగా ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే మా సంకల్పం" అని వివరించారు. ఇప్పటికే లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలు ఉన్నారని, రాబోయే ఏడాదిలో మరో 5 లక్షల మందిని చేర్చి మొత్తం 6 లక్షల మందితో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. మహిళలు తయారు చేసే వస్తువులను వారే వినియోగించుకుంటే దాదాపు మూడున్నర కోట్ల మంది




వినియోగదారులు ఏర్పడతారని, ఇది మార్కెటింగ్‌కు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు మహిళా ప్రముఖులను ప్రశంసించారు. దేశానికి రాష్ట్రపతిగా గిరిజన మహిళ ద్రౌపది ముర్ము, ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ సమర్థవంతంగా పనిచేస్తున్నారని అన్నారు. వచ్చిన ఆదాయాన్ని సమర్థంగా వినియోగించి కుటుంబాన్ని నడిపే మహిళలే నిజమైన ఆర్థిక మంత్రులని చంద్రబాబు అభివర్ణించారు. త్వరలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు కూడా ప్రధాన న్యాయమూర్తిగా ఒక మహిళ రాబోతున్నారని తెలపడం సంతోషంగా ఉందన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌ను గుర్తుచేసుకుంటూ, ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి చట్టం చేసిన ఘనత ఆయనదేనని చంద్రబాబు అన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టింది, మహిళల కోసం ప్రత్యేకంగా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసింది కూడా ఎన్టీఆరే అని గుర్తుచేశారు.

తాను గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉద్యోగాలు, కళాశాలల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించానని, ఆ నిర్ణయం వల్లే నేడు ఐటీ వంటి రంగాల్లో మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని వివరించారు. భవిష్యత్తులో చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు రాబోతున్నాయని, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని రాజకీయాల్లోకి రావడానికి మహిళలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మహిళల భద్రత విషయంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏమాత్రం రాజీపడదని చంద్రబాబు తేల్చిచెప్పారు. "ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే, అదే వారికి చివరి రోజు అవుతుంది. అలాంటి దుర్మార్గులను కఠినంగా హెచ్చరిస్తున్నా. మీ భద్రతకు చంద్రన్న ఉన్నంతవరకు భయపడాల్సిన అవసరం లేదు," అని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్ర హోంమంత్రిగా కూడా ఒక మహిళే (అనిత) ఉన్నారని, ఎక్కడ సమస్య ఎదురైనా తక్షణమే స్పందిస్తారని గుర్తుచేశారు. ఇదే సమయంలో, రాష్ట్రంలో జనాభా తగ్గుదలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "ఒకప్పుడు 'ఒక బిడ్డ ముద్దు, ఇద్దరు ఓకే, ముగ్గురు వద్దు' అన్నాను. కానీ ఇప్పుడు 'ఒక బిడ్డ వద్దు, ఇద్దరు ఓకే, ముగ్గురు ముద్దు' అని చెబుతున్నాను. రాష్ట్రంలో జననాల రేటు 1.5కి పడిపోయింది. ఇది ప్రమాదకరం. అందుకే పెద్ద కుటుంబాలను ప్రోత్సహించేందుకు అవసరమైతే మూడు పడకగదుల ఇల్లు, అదనపు రేషన్ వంటి ప్రోత్సాహకాలు అందిస్తాం" అని నూతన విధానాన్ని ప్రకటించారు.

# ఏ ఇంట్లో పుట్టినా మహిళలపై వివక్ష జరుగుతుంది...

పెద్ద ఇల్లు, చిన్న ఇల్లు, పెద్ద కులం, చిన్న కులం కాదు. మహిళలమంతా ఒక్కటే కులం అని కవిత అన్నారు.'ఏ ఇంట్లో పుట్టినా సరే మహిళలపై వివక్ష జరుగుతుంది.భర్త, తండ్రి, అన్న అందరూ మహిళలను తక్కువ చేసేవారే. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలపై క్రైమ్ రేటు 22 శాతం పెరిగింది. ఆడవాళ్ల భద్రత మీ బాధ్యత. అది మీరు వేసే భిక్ష కాదని గుర్తు పెట్టుకోవాలి'అని కవిత డిమాండ్ చేశారు. బంజారా హిల్స్ తెలంగాణ జాగృతి కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలతో కలిసి కవిత కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గివ్ హర్ స్పేస్ అనే పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలందరికీ కవిత మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

మహిళలు లేకుండా తెలంగాణ ఉద్యమే లేదు

ముఖ్యమంత్రి 'స్టాండ్ విత్ హర్'అనే ప్రోగ్రామ్‌తో మహిళలను అవమానించారు. మగవాళ్లు ఉంటేనే మహిళలు ముందుకు వెళ్తారనేలా కార్యక్రమం చేయటాన్ని ఖండిస్తున్నాం.'స్టాండ్ విత్ హర్'కాదు.'గివ్ హర్ స్పేస్'జాగృతి నినాదం అని కవిత అన్నారు.ఆడవాళ్లు ఎక్సర్ సైజ్, ఎడ్యుకేషన్, ఎంప్లాయి మెంట్ అనే మూడు "ఇ" లను ఫాలో అవ్వాలి అని సూచించారు. 'మహిళలు లేకుండా తెలంగాణ ఉద్యమమే లేదు.సామాజిక తెలంగాణ సాధనలో మహిళలే కీలకం. వయసుతో సంబంధం లేకుండా మహిళలంతా రాజకీయాల్లోకి రావాలి. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ సాధనతో జాగృతి చరిత్ర సృష్టించింది' అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.

ఆధిపత్యం అనేది ఏ రూపంలో ఉన్నా సహించవద్దు

'మహిళ దినోత్సవం రోజు మాత్రమే మహిళలను గుర్తిస్తూ ఆర్టికల్స్, స్టోరీస్, గొప్పగా మాట్లాడటం చేస్తుంటారు. ప్రోగ్రెసివ్ గా ఉండే మగవాళ్లు మహిళ దినోత్సవ శుభాకాంక్షలు చెబుతారు. కానీ ప్రధాన స్రవంతిలో ఉన్న మీడియా, న్యూస్ పేపర్లు, రాజకీయ పార్టీలకు చెబుతున్నా. అదే విధంగా పురుషులు కూడా గుర్తు పెట్టుకోవాల్సింది...ప్రతి రోజు మహిళల దినోత్సవమే. ప్రతిరోజు మహిళల దినోత్సవంలా ఉండేలా పరిస్థితులు మారాలి'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పిలుపునిచ్చారు.'ఇల్లు, స్కూల్, హాస్పిటల్ ఏదీ నడవాలన్న మహిళలు ఉండాల్సిందే. కొత్తతరం వచ్చి సమాజ సేవ చేయాలంటే మహిళలే కారణం. ఆధిపత్యం అనేది ఏ రూపంలో ఉన్న సరే మహిళలు సహించవద్దు.సామాజిక, పురుషాధిక్యతను ఎట్టి పరిస్థితుల్లో సహించే ప్రసక్తే ఉండొద్దు. వంటింటికి మహారాణి మహిళలే అంటారు. కానీ వంటింటి పాత్రలపై కూడా పురుషుల పేర్లే ఉంటాయి'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు.

పొలిటికల్ పార్టీలు మహిళలకు అవకాశం ఇవ్వడం లేదు

'నిజమైన హక్కులు, సమానత్వం, స్వాతంత్రం, స్వేచ్ఛ మహిళకు ఇంకా రాలేదు. బిడ్డను మోసేది మనం. కానీ ఆ బిడ్డలకు పేరు పెట్టే స్వాతంత్రం కూడా మనకు లేదు. సచివాలయంలో, అంగన్ వాడీ లో మహిళ ఉద్యోగులున్నారు. డాక్టర్లు, లాయర్లు, వ్యాపార వేత్తలు, విద్యార్థి, యువజన సంఘాల్లోనూ మహిళలు ఉన్నారు.సమాజానికి సేవ చేస్తామనే మహిళలు చాలా మంది ఉన్నారు. కానీ పొలిటికల్ పార్టీలు వారికి అవకాశం ఇవ్వటం లేదు'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. 'జాగృతిలో మాత్రం మహిళలకు చాలా పెద్ద ఎత్తున అవకాశాలు ఇవ్వబోతున్నాం. ఆడబిడ్డలు ఇంకా అవగాహన పెంచుకునేందుకు లీడర్ ప్రోగ్రామ్ ద్వారా శిక్షణ ఇస్తాం.మనకు 33 శాతం కాదు 50 శాతం వాటా ఉండాలి. ఐతే ముందుగా 33 శాతం అయిన సరే ఒక అడుగు ముందుకు పడాలని అంగీకరించాం'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వెల్లడించారు.

మహిళలమంతా ఒక్కటే కులం

'మహిళలకు 33 శాతం రిజర్వేషన్ సాధించటంలో దేశ చరిత్రలోనే జాగృతి పేరు సువర్ణాధ్యాయంగా నిలుస్తుంది.జాగృతి అక్కాచెల్లెలు ఢిల్లీలో కూర్చొని ధర్నా చేయటం కారణంగానే మహిళ బిల్లు వచ్చింది. అయితే పోస్ట్ డేటెడ్ అన్నట్లుగా జనగణన కావాలంట. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికైనా మహిళ బిల్లు అమల్లోకి రావాలి'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు.'అగ్రకులాల, రిజర్వేషన్లు ఉన్న కులాల మహిళలే కాదు. అన్ని కులాల్లోని మహిళలు రాజకీయాల్లోకి రావాలి. పెద్ద ఇల్లు, చిన్న ఇల్లు, పెద్ద కులం, చిన్న కులం కాదు. మహిళలమంతా ఒక్కటే కులం. ఏ ఇంట్లో పుట్టినా సరే మహిళలపై వివక్షే. మాట్లాడితే నీవు తెలివి లేని దానివి అని అంటారు. భర్త, తండ్రి, అన్న అందరూ కూడా మనల్ని అలాగే అంటారు. బయటకు వెళితే కూడా చిన్న వాడైనా తమ్ముడి వెంట పంపిస్తారు'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు.

## కొత్త హంగులతో తెలంగాణ శాసన మండలి భవనం ప్రారంభం

ఈ కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు. రాబోయే బడ్జెట్ సమావేశాలు ఈ కొత్త భవనంలోనే జరగనున్నాయి. నిజాం కాలం నాటి ఇండో-సార్సెనిక్ వాస్తుశైలిలో నిర్మితమైన ఈ భవనంలో గతంలో హైదరాబాద్ రాష్ట్ర అసెంబ్లీ, ఆ తర్వాత ఉమ్మడి ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరిగేవి. 2014 రాష్ట్ర విభజన తర్వాత దీనిని ఏపీ అసెంబ్లీకి కేటాయించారు. అయితే ఏపీ అసెంబ్లీ అమరావతికి తరలివెళ్లడంతో ఈ భవనం నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరింది. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, అసెంబ్లీ మరియు కౌన్సిల్ రెండూ ఒకే ప్రాంగణంలో ఉండాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు ఈ హెరిటేజ్ భవనాన్ని పునరుద్ధరించాలని నిర్ణయించారు. ఆగాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ (ఏకేటీసీ) సహకారంతో రూ.30 కోట్లతో 18 నెలల పాటు ఈ పనులు సాగాయి. ఇందులో అధునాతన డ్రైనేజీ, ఎలక్ట్రికల్ సిస్టమ్స్, ఫ్లోరింగ్ పనులు చేపట్టారు. సీఎం, ఛైర్మన్, వైస్ ఛైర్మన్ కోసం ప్రత్యేక ఛాంబర్లు, మీడియా హాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ భవనం పార్లమెంట్ తరహాలో ఎంతో అద్భుతంగా ఉందని, సభ్యులకు అన్ని సౌకర్యాలు కల్పించామని మండలి ఛైర్మన్ సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. 2018 నుంచి ఇప్పటివరకు జూబ్లీహాల్‌లో మండలి సమావేశాలు జరుగుతుండగా, ఇకపై ఆ హాల్‌ను ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు వినియోగించనున్నారు. అలాగే ఉభయ సభల సంయుక్త సమావేశాల కోసం కొత్త సెంట్రల్ హాల్ నిర్మించే యోచనలో కూడా ప్రభుత్వం ఉంది.

## రాష్ట్రపతి పదవికి అత్యున్నత గౌరవం దక్కాలి...

అది ఆయా రాష్ట్రాల అధికార యంత్రాంగం బాధ్యత అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రపతి పర్యటనలో ప్రొటోకాల్, మర్యాదలకు భంగం వాటిల్లడం సరికాదు అని పవన్ కల్యాణ్ హితవు పలికారు. వెస్ట్ బెంగాల్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఎదురైన పరిణామాలపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ద్రౌపది ముర్ముకు ప్రొటోకాల్ కల్పించకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ఎదుర్కొన్న పరిస్థితులు అత్యంత బాధాకరమని....అవి తనను తీవ్ర ఆందోళనకు గురిచేశాయని పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.సంతాల్ సామాజిక వర్గం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా ఒక సదస్సును నిర్వహించినప్పుడు...అందులో ఆ వర్గానికి దక్కాల్సిన గౌరవం, ప్రాధాన్యత ఖచ్చితంగా ఉండాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. ఎవరి కోసమైతే ఈ సదస్సును ప్రత్యేకంగా ఏర్పాటు చేశారో, ఆ సంతాల్ కమ్యూనిటీకి చెందిన సభ్యులే ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ఇబ్బందులు పడే పరిస్థితి తలెత్తడం అత్యంత విచారకరమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ అన్నారు. ఇలాంటి సాంస్కృతిక సమావేశాలు అందరినీ కలుపుకుపోయేలా...సున్నితత్వంతో కూడిన పరిపాలనా ప్రణాళికతో జరగాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హితవు పలికారు. మరోవైపు భారత రాష్ట్రపతి పదవి అనేది దేశంలోనే అత్యున్నత రాజ్యాంగ పదవి అని, ఆ పదవికి, ఆ వ్యవస్థకు ఎల్లప్పుడూ అత్యున్నత గౌరవం దక్కాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. రాష్ట్రపతి పర్యటన అంటే ఎంతో హుందాగా, పకడ్బందీగా జరగాలని, అది ఆయా రాష్ట్రాల అధికార యంత్రాంగం బాధ్యత అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రపతి పర్యటనలో ప్రొటోకాల్, మర్యాదలకు భంగం వాటిల్లడం సరికాదు అని పవన్ కల్యాణ్ హితవు పలికారు. భారతదేశ అస్తిత్వంలో, మన దేశ ఖ్యాతిలో గిరిజన సమాజాలు అంతర్భాగమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొనియాడారు.సంతాల్ సంస్కృతి, సంప్రదాయాలు, వారి గళానికి ఎల్లప్పుడూ నిజాయతీతో కూడిన గౌరవం లభించాలని అన్నారు. గిరిజనుల మనోభావాలను దెబ్బతీసేలా, రాజ్యాంగ అధిపతికి అసౌకర్యం కలిగించేలా జరిగిందన్న పవన్ కల్యాణ్.

## ఆ 160 మంది బాలికల మృతికి
# ఇరాన్ ఆయుధాలే కారణం

ఆయన ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో మయామికి వెళ్తున్న సమయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధం, తాజా పరిణామాలపై ఆయన సుదీర్ఘంగా స్పందించారు. పాఠశాల దాడి గురించి విలేకరులు ప్రశ్నించగా ట్రంప్ ఆ ఆరోపణలను ఖండించారు. "నేను చూసిన సమాచారం, ఆధారాల ప్రకారం అది కచ్చితంగా ఇరాన్ చేసిన పనే. వారి ఆయుధాలు, మందుగుండు సామాగ్రి చాలా అస్థిరంగా ఉంటాయి. వాటికి లక్ష్యాన్ని ఛేదించే కచ్చితత్వం అస్సలు ఉండదు. గురి తప్పి వారి పాఠశాల మీదే పడి ఉండవచ్చు తప్ప, మేము స్కూల్ పిల్లలపై దాడులు చేయం. ఇది పూర్తిగా వారి తప్పిదమే," అని ట్రంప్ స్పష్టం చేశారు. యుద్ధం పురోగతిపై ట్రంప్ పూర్తి ఆత్మవిశ్వాసాన్ని వ్యక్తం చేశారు. తాము యుద్ధంలో గొప్ప విజయాలు సాధిస్తున్నామని, ఇరాన్ అనే "దుష్ట సామ్రాజ్యాన్ని" దాదాపు నేలమట్టం చేశామని వ్యాఖ్యానించారు.

## 'కూటమి పాలనలో అన్ని రంగాల్లో విధ్వంసమే'

తాడేపల్లి : కూటమి పాలనలో అన్ని రంగాల్లో విధ్వంసమే కనిపిస్తోందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి శైలజానాథ్ విమర్శించారు. ఏ రంగంలో చూసినా అంత విధ్వంసమేనన్నారు. ఈరోజు(సోమవారం, మార్చి 9వ తేదీ) తాడేపల్లి నుంచి మాట్లాడిన శైలజానాథ్.. చంద్రబాబు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చేశారన్నారు. 'నిరుద్యోగుల జీవితాలను అన్యాయం చేశారు. వ్యవసాయ రంగాన్ని మరింత నాశనం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు యాభై ఏళ్లకే పెన్షన్ ఇస్తామని మోసం చేశారు. ప్రాా మోడ్ కింద ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ వారికి అప్పనంగా ఇస్తున్నారు. కొన్ని జిల్లాలో కలెక్టర్లు, ఎస్పీలను రుణాలు కట్టాలని ఒత్తిడి చేస్తున్నారు.. ఎస్సీ,ఎస్టీలకు వివిధ కార్పొరేషన్ల కింద ఇచ్చిన రుణాలను భేషరతుగా మాఫీ చేయాలి' అని డిమాండ్ చేశారు

## సాంకేతికతను అభివృద్ధి కోసం
## తప్ప వినాశనం కోసం వినియోగించొద్దు: ఈటల

సాంకేతికతను అభివృద్ధి కోసం తప్ప వినాశనానికి వినియోగించవద్దని, కానీ ఇప్పుడు వినాశనానికి వాడుతున్న తీరు ఆందోళనకరమని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఐఐటీయన్లు చేసే పరిశోధనలు, ఆవిష్కరణలు ప్రజల ఆకలి తీర్చేలా ఉండాలి తప్ప వినాశనానికి కారణం కాకూడదని అభిప్రాయపడ్డారు. భారత శాస్త్ర సాంకేతికత నైపుణ్యానికి ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉందని, ఆ నైపుణ్యాన్ని మన దేశాభివృద్ధికి వినియోగించాలని కోరారు. దేశవ్యాప్తంగా పలు ఐఐటీల పూర్వ విద్యార్థులకు ప్రాతినిధ్యం వహిస్తున్న పాన్ ఐఐటీ ఆధ్వర్యంలో ఆదివారం మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించిన పాన్ ఐఐటీ హైదరాబాద్ సమ్మిట్-2026కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచంలో ఇంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం మనదే అయినప్పటికీ.. దేశంలో ఇంకా 80 కోట్ల మందికి బియ్యం పంపిణీ జరుగుతున్నదని లెక్కలు చెబుతున్నాయన్నారు.

# చెముడులంక నేతాజీ స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు






**ఆలమూరు, మార్చి 9(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం చెముడులంక నేతాజీ ఇంగ్లీషు మీడియం స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మండపేట బ్రేక్ ఇన్స్పెక్టర్ ఎన్ లక్ష్మి శ్రీదేవి పాల్గొన్నారు. అదే విధంగా గెస్ట్ లుగా అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ బూసీ శ్రీదేవి మరియు విరించి స్కూల్ డైరక్టర్ బడే లక్ష్మి పాల్గొన్నారు. నేతాజీ స్కూల్లో మహిళా దినోత్సవం ఇంత ఘనంగా చేయడం ఎంతో ఆనందంగా ఉన్నదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు వివిధ ఆటల పోటీలు, క్విజ్లు నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు, చివరిగా స్కూల్ కరస్పాండెంట్ తుమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ వేడుకకు ఇంత మంది మహిళలు పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన హర్షం వ్యక్తం చేసారు.ఈ వేడుకలో నేతాజీ స్కూల్ ప్రెసిడెంట్ తుమ్మ లక్ష్మీ అరుణ,హెడ్ మాస్టర్ దూలం స్వామి,స్కూల్ వైస్ ప్రెసిడెంట్ లంకలపల్లి ఆంజనేయులు,పి వెంకటకృష్ణ మాష్టారు, రాజశేఖర్ మాష్టారు,పోలావతి మేడమ్ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ శంకుస్థాపన

దేవరాజు గట్టు గ్రామ ప్రజల త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం.గూడూరి ఎరిక్షన్ బాబు.



**యర్రగొండపాలె మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** జల్ జీవన్ మిషన్ (జేజీవీ) అనేది భారత ప్రభుత్వ జల్ శక్తి మంత్రిత్వ శాఖ ప్రారంభించిన ఒక దార్శనిక కార్యక్రమం. భారతదేశంలోని ప్రతి గ్రామీణ గృహానికి కుళాయి కనెక్షన్ల ద్వారా సురక్షితమైన, త్రాగడానికి యోగ్యమైన మరియు తగినంత తాగునీటిని క్రమం తప్పకుండా సరఫరా చేయడం దీని ప్రాథమిక లక్ష్యం.ఈ మిషన్ "హర్ ఘర్ జల్" (ప్రతి ఇంటికి నీరు) సూత్రం ద్వారా మార్గనిర్దేశం చేయబడింది,గ్రామీణ నీటి సదుపాయాన్ని మార్చడం మరియు ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది.జల్ జీవన్ మిషన్ (హర్ ఘర్ జల్) పథకం ద్వారా మార్కాపురం జిల్లాలోని ప్రకాశం పశ్చిమ ప్రాంతానికి 1290 కోట్ల వ్యయంతో అమలు అవుతున్న త్రాగునీటి సరఫరా ప్రాజెక్ట్‌లో భాగంగా పెద్దా రవీడు మండలం,దేవరాజు గట్టు గ్రామంలో 13 లక్షల వ్యయంతో 40 వేల లీటర్ల కలిగిన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి యర్రగొండపాలెం నియోజకవర్గం టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు శ్రీకారం చుట్టి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండల డెవలప్మెంట్ అధికారి,ఆర్ డబ్ల్యూ ఎస్ డిఈ,ఏఈ,కూటమి పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఓపెన్ కరాటే పోటీలలో బ్లూ బెల్స్ స్కూలు విద్యార్థుల ప్రతిభ




**ఆలమూరు,మార్చి 9(అఖండ భూమి న్యూస్):** ఈనెల 8వ తేదీన గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో వాసవి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అంతర్జాతీయ ఓపెన్ కరాటే మార్షల్ ఆర్ట్స్ పోటీలలో అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం కొత్తూరు సెంటర్ బ్లూ బెల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూలు విజేతల వివరాలు ఏ భాగంలో బొక్క మౌనిక శ్రీలత సిల్వర్ మెడల్, సి విభాగంలో కాశి సౌమ్య బ్రాంజ్ మెడల్, అదేవిధంగా డి విభాగంలో అడాల అరహ బ్రాంజ్ మెడల్ సాధించినట్లు మార్షల్ ఆర్ట్స్ గ్రాండ్ మాస్టర్ టి అబ్బులు తెలిపారు.విజయం సాధించిన విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ ఇడుపుగంటి పద్మావతి, కోచ్ వెంకటలక్ష్మి, స్కూలు టీచర్స్ తదితరులు విద్యార్థులను అభినందించారు.

# డబ్బే ప్రధాన లక్ష్యంగా రెచ్చిపోతున్న మైనింగ్ మాఫియా పాలకులు

మైనింగ్ పై అధికారయంత్రంగానికి, కలెక్టర్ వారికి ఫిర్యాదు చేసిన పాఠం శెట్టి ...

ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి



**జగ్గంపేట మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గంలో పాలకుల ఆధ్వర్యంలో గ్రావెల్ ,మట్టి , ఇసుక అక్రమ రవాణా ద్వారా ధనార్జనే ప్రధాన లక్ష్యంగా మైనింగ్ మాఫియా రెచ్చిపోతుందని ప్రభుత్వానికి చేరాల్సిన ప్రజాధనం పక్కదారి పడుతుందని అక్రమ మైనింగ్ ఆపాలని పాటంశెట్టి సూర్యచంద్ర తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి కి మైనింగ్, రెవిన్యూ, పోలీస్ అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. అక్రమ మైనింగ్ జరిగే ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి సంబంధిత శాఖ అధికారులు చిత్తశుద్ధితో పర్యవేక్షణ చేసినట్లయితే ప్రజాధనం పక్కదారి పట్టకుండా ప్రభుత్వ ఖజానాకు చేరడం ద్వారా గ్రామ పంచాయతీలకు ఆదాయం పెరుగుతుందని సూర్యచంద్ర అధికారులకు వివరించారు. ప్రజలను మభ్యపెట్టడానికి చేసే అరకొర తనిఖీల వల్ల ఉపయోగం ఉండదని నిజాయితీగా నిరంతర తనిఖీలు చేసి అవినీతి, అక్రమ మైనింగ్ రవాణా దారులమీద నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడం వల్ల అవినీతి రవాణాను అరికట్టవచ్చని పాటంశెట్టి సూర్యచంద్ర అధికారులకు తెలిపారు.

# గుళ్ళల్లో చోరీ కి పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించండి

తంటి కొండ దేవస్థానం ఛైర్మన్ బదిరెడ్డి అచ్చన్న దొర, వెంకటపతి



**గోకవరం మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** తంటికొండ గ్రామంలో ప్రముఖ దేవాలయమైన శ్రీ వెంకటేశ్వర స్వామి పరిసర ప్రాంతాల్లో ఎంతో ప్రాముఖ్యత కలిగిన హిందూ గుళ్లో లో అనేక చోట్ల దొంగతనాలకు పాల్పడుతున్న దుండగులు. పశువుల అపహరణ, హుండీ లను చోరీ చేస్తూ దేవాలయాల్లో ఉన్న విలువైన వస్తువులను అపహరించి సొమ్ము చేసుకుని జలసాలు చేస్తూ చోరీ లు పాల్పడుతున్న కొందరు వ్యక్తులు. అక్రమాలకు పాల్పడుతున్నారు వివరాల్లోకి వెళ్తే తంటికొండ గ్రామంలో 5వ తారీఖున ఒక దళిత వాడలో ఊరి చివర ఉన్న మేకలు ను , రెండు గేదెలను. ఊరు చివర ఉన్న గ్రామ దేవత మరిడమ్మ ఆలయంలో హుండీనీ దొంగతనం చేసి హుండీలో ఉన్న సొమ్మును ఊరు చివరన గోశాలలో తీసుకెళ్లి, ఉండి ని పగలగొట్టి ఆ సొమ్మును ఎత్తుకెళ్లారు. డబ్బులు మరియు గోసాల లో ఉన్న రెండు గేదెలను అపహరించారు. శివాలయంలోని ( శివాలయం పుష్కర్ ఘాట్)ఉన్న హుండీ లో సొమ్ముని కూడా దొంగలించారు.గోకవరం కృష్ణుడి గుడి లో హుండీని అదేవిధంగా చోరీ చేశారు. ఏకధాటిగా వరుస దొంగతనాలు చేస్తూ గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు ఇటువంటి అక్రమార్కులు దొంగతనాలు చేస్తున్న వారిపై పోలీసు వారు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఆ వ్యక్తిలని పట్టుకొని కఠినంగా శిక్షించాలని, వారిపై చర్యలు తీసుకోవాలని తంటికొండ దేవస్థానం ఆలయ కమిటీ ఛైర్మన్ బదిరెడ్డి అచ్చన్న దొర, ఆలయ కమిటీ సభ్యులు టిడిపి గ్రామ అధ్యక్షులు నాగం వెంకటపతి, మీడియా ద్వారా తెలియపరిచారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఐ లక్ష్యం




**యర్రగొండపాలెం మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఐ లక్ష్యమని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం గడప గడపకు సీపీఐ కార్యక్రమం సోమవారం యర్రగొండపాలెం పట్టణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన మార్కాపురం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చి జిల్లా సమగ్రాభివృద్ధికి 10వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలన్నారు. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి జులై 1 నాటికి నీరు ఇవ్వాలన్నారు. పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ ముంపు బాధితులకు ఆర్ ఎ ఆర్ ప్యాకేజీని వెంటనే పరిష్కరించాలన్నారు. మార్కాపురం మెడికల్ కాలేజీని పి.పి.పి. పద్ధతి కాకుండా ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. నూతన మార్కాపురం జిల్లాలో దొనకొండ, కురిచేడు మండలాలను కలపాలన్నారు. జిల్లాలో ప్రతి మండల కేంద్రాల్లో ప్రభుత్వ జూనియర్ కాలేజి, నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజీలు, కోచింగ్ సెంటర్స్ ఏర్పాటు చేయాలన్నారు. మార్కాపురం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కాలేజీలు ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజిని నూతన యూనివర్శిటీని ఏర్పాటు చేయాలన్నారు. మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీగా అప్గ్రేడ్ చేసి జిల్లా ప్రజలకు వైద్యాన్ని అందుబాటులోకి తేవాలన్నారు. మార్కాపురం జిల్లా ప్రజలకు, యువతకు ఉపాధి కల్పనకు నూతన పరిశ్రమలు స్థాపించాలన్నారు. నూతన మార్కాపురం జిల్లాను పూర్తిస్థాయి అధికారులను నియమించి పాలనను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ భూములను భూమిలేని ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనార్టీలకు పంపిణీ చేసి, అటవీ భూములను గిరిజనులకు పంచాలన్నారు. రైతులు ఉద్యాన పంటల సాగుకు యాంత్రిక పరికరాలు, ఇతర మౌలిక సదుపాయాలకు 90% సబ్సిడీతో ప్రోత్సాహలు ఇవ్వాలన్నారు. అర్హులైన పేదలందరికీ గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇళ్ళ స్థలాలు, ఇంటి నిర్మాణానికి 5 లక్షలు, నూతనంగా రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలన్నారు. సీపీఐ యర్రగొండపాలెం నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, సీపీఐ యర్రగొండపాలెం మండల పార్టీ కార్యదర్శి ఎం సాంబశివరావు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు నక్కా తిరుపతయ్య, పంచ వృత్తుల సంఘం జిల్లా నాయకులు వై వెంకట శివయ్య, గోరంట్ల రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యపై సి.పి.ఐ(ఎం.ఎల్) బరేషన్ పార్టీ ఘాటైన ధర్నా...!!

నీళ్లు ఇవ్వలేని ప్రభుత్వం ఎందుకు..!!

నీళ్లు ఇవ్వని ప్రభుత్వం...!ప్రజలకు అవసరమా..?

ప్రజలకు నీళ్లు కావాలి...!మాటలు కాదు..!!

కోట్ల ప్రాజెక్టులు కాదు...!ప్రతి ఇంటికి నీళ్లు కావాలి..!!

నందికొట్కూరు ప్రజలకు తాగునీరు వెంటనే ఇవ్వాలి...!!

ఖాళీ ట్యాంకులు కాదు...!ప్రతి కాలనీకి నీరు కావాలి...!!

ప్రజల హక్కు...!తాగునీరు అందించాలి..!!




**నందికొట్కూరు మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణంలో రోజురోజుకు తీవ్రమవుతున్న తాగునీటి సమస్యపై సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నాడు మున్సిపల్ కార్యాలయం ముందు ఘాటైన ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎస్.బీబీ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.నందికొట్కూరు మున్సిపాలిటీలో 29 వార్డులు మరియు దాదాపు 60 వేల జనాభా ఉన్నప్పటికీ ప్రజలకు కనీస తాగునీరు అందించలేకపోవడం ప్రభుత్వ వైఫల్యం అని మండిపడ్డారు.పట్టణంలో 80కు పైగా జి.ఎల్.ఎస్.ఆర్ ట్యాంకులు ఉన్నప్పటికీ నీరు లేక ఖాళీగా ఉండటం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు.ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు అలగనూరు రిజర్వాయర్ ప్రాజెక్టుకు రూ.116 కోట్లు కేటాయించి, తరువాత రూ.127 కోట్లకు పెంచినా కూడా పనులు మధ్యలో ఆగిపోవడం అత్యంత దురదృష్టకరం అని విమర్శించారు.ఇన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెప్పుకుంటూ అలగనూరు రిజర్వాయర్ కట్ట దెబ్బతిని ఉండటం,దానిని మరమ్మతు చేయకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి ప్రతీక అన్నారు.వేసవి కాలం ప్రారంభమవుతున్న ఈ సమయంలో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతుంటే పాలకులు మాత్రం మాటలతో కాలం గడుపుతున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నీళ్లు ఇవ్వలేని పాలకులకు అధికారంలో ఉండే హక్కు లేదు.కోట్ల రూపాయల ప్రాజెక్టులు కాగితాలపైనే ఉంటే ప్రజలకు ప్రయోజనం ఏమిటి.? నీటి కోసం ప్రజలు కష్టపడుతుంటే పాలకులు మాత్రం ప్రచారంలో మునిగిపోయారు.ప్రజల ప్రాణాల కంటే ప్రభుత్వానికి కాంట్రాక్టర్ల లాభాలే ముఖ్యమా.? అని ఘాటుగా విమర్శించారు.అలాగే మల్యాల పంప్ హౌస్‌ను కే.సి కెనాల్ నీటితో పూర్తిగా నింపాలి.శిథిలావస్థలోఉన్న జి.ఎల్.ఎస్.ఆర్ ట్యాంకులను తొలగించి కొత్త ట్యాంకులు నిర్మించాలి.అన్ని ట్యాంకులను బ్లీచింగ్‌తో శుభ్రపరచి శుద్ధమైన త్రాగునీరు అందించాలి.పొట్టి శ్రీరాములు సర్కిల్ మరియు పోలీస్ స్టేషన్ సర్కిల్ వద్ద ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి.వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు రూ.50,000 ఆర్థిక సహాయం అందించాలి అని డిమాండ్ చేశారు.ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సి.పి.ఐ (ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ ప్రజలతో కలిసి మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జి.గణేష్,రవికుమార్, బి.మధు,స్వాములు, రామానాయుడు,రసూల్, హుస్సేన్,ఎస్.బీబీ,ఎస్. ముత్తుజాబీ, ఎస్.అమీనాబీ,మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# సలాది వారి సిల్వర్ జూబ్లీ పెళ్లి వేడుకలో పాల్గొన్న డాక్టర్ చల్లా





**ఆలమూరు,మార్చి 9(అఖండ భూమి న్యూస్):** కాపు ఉద్యమనేత సలాది రామకృష్ణ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా జరిపించిన తన తమ్ముడు సలాది బ్రహ్మాజీ,వాణి దంపతుల సిల్వర్ జూబ్లీ పెళ్ళి వేడుక. ఇరవై అయిదు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కుటుంబసభ్యులు,బంధుమిత్రులు, శ్రేయోభిలాషుల మధ్య బ్రహ్మాజీ,వాణి ఆదర్శదంపతుల సిల్వర్ జూబ్లీ పెళ్ళి వేడుక ఫంక్షన్ బ్రహ్మాజీ అన్న సలాది రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగినది. వచ్చిన అతిధులు బ్రహ్మాజీ,వాణి ఆదర్శదంపతులకు శుభాకాంక్షలు తెలిపి ఆదర్శదంపతులు నిండు నూరేళ్లు చల్లాగా ఉండాలని దీవించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు, ప్రముఖ వ్యాపారవేత్త, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కూన సూర్యప్రకాశ్,జనసేన పార్టీ రాష్ట్ర నాయకురాలు బార్లపూడి క్రాంతి రవికిరణ్,సంపతి కనకేశ్వర్రావు,సలాది వెంకటేశ్వర్రావు,దేవపాటి వెంకటేశ్వరరావు, పేపకాయల సుబ్బారావు, బొరుసు పెదకాపు, కంఠంశెట్టి చంటి, పాలూరి సత్యానందం, వాడపల్లి వీరబాబు, బండారు శ్రీనివాస్,తుల రాజు, నల్ల నాయుడు, ధర్నాల దొరబాబు, అన్యం సత్తిరాజు,కంఠంశెట్టి శ్రీను,ఎలుగుబంటి సాయిబాబా, వాసంశెట్టి సాయిబాబా,ఆలమూరు పంచాయితీ బోర్డు మెంబర్లు ఎలుగుబంటి బూరయ్య,ఎరుకొండ గణేష్,లంకె వెంకటరెడ్డి,శ్రీ భట్టి విక్రమార్కేశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ఛైర్మెన్ శ్రీపతి వీర్రాజు,ఆచంట సాయి,ప్రముఖ వ్యాపారవేత్త వెత్సా శ్రీనివాసు,నార్గని వీరబాబు,నార్గని సెంథిల్ కుమార్,గుబ్బల దుర్గా ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి.సిపి ఎం




**పత్తి కొండ మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** పేద ప్రజలపై విధించిన గ్యాస్ ధ రలు పన్నులను బారాలను తగ్గించాల ని సిపిఎం కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి,సి ఐటియు మండల కార్యదర్శి ఎం.రవి చంద్రలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డి మాండ్ చేశారు. సోమవారం స్థానిక ఈ శ్వర్ రెడ్డి భవన్ నుండి సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు సురేంద్ర ఆ ధ్వర్యంలో నాలుగు స్తంభాల దగ్గర ధ ర్నా చేశారు సిపిఎం పార్టీ సీనియర్ నా యకులు దస్తగిరి,గోపాల్,సిద్దయ్య గౌడ్, మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్రలు మాట్లాడుతూ కేంద్ర ప్రభు త్వం యుద్ధం జరిగినప్పటికీ భారతదేశ వ్యాప్తంగా నిత్యవసర ధరలు గ్యాస్ ధర లు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచబోమని ప్రకటన చేసిన రెండు రోజులకే సిలిండర్ పై 60 రూపాయలు వాణిజ్యసిడర్ పై1 14రూపాయలు పెంచడంపై సిపిఎం పా ర్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేప ట్టారు.పేద ప్రజలపై విధించిన పన్నుల ను బా రాలను పేద మధ్యతరగతి ప్రజ లు నోటుబుక్కులో రాసుకోవాలని ఎన్ని కల రోజు వాటిని చదివి ఓటు వేయాల న్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బి జెపి నిరుద్యోగులకు కోట్లాది ఉద్యోగా లు ఇస్తానని ఒక్క ఉద్యోగం కూడా ఇ వ్వకపోగా కార్మికుల హక్కులను కాలరా స్తున్నాడని ప్రభుత్వ రంగాలన్ని ప్రైవే టుపరం చేస్తూ సంపన్నులకే ఊడిగం చే స్తున్నటువంటి ప్రధాని నరేంద్ర మోడీ సా మాన్యులకు ఎటువంటి సంక్షేమ పథకా లు అమలు చేయలేదన్నారు కార్యక్ర మంలో వ్యవసాయ కార్మిక సంఘం మం డల కార్యదర్శి నరసన్న,అమాలి సం ఘం నాయకులు చంద్ర, ఉరుకుందు, మండల కమిటీ సభ్యులు రామాంజనే యులు,మద్దికేర సిఐటియు కార్యదర్శి రాముడు,డివైఎఫ్ఐ మండల అధ్యక్షు లు దిగ్గెన్న,ప్రజా నాట్యమండలి కార్యద ర్శి రమేష్,కాశి,రైతు సంఘం నాయకు లు రాజుల కారప్ప,ఆటో వర్కర్స్ నా యకులు మహబూబ్ బాషా,మధ్యా హ్నం, తదితరులు పాల్గొన్నారు.

# పెనికేరు గ్రామంలో జరుగుచున్న పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి - స్వయంగా పర్యవేక్షిస్తున్న ఆలమూరు ఎంపీడీవో ఏ. రాజు





**ఆలమూరు,మార్చి 9(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం పెనికేరు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ.25 లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఈ పనులను ఆలమూరు మండల ఎంపీడీవో ఏ. రాజు స్వయంగా దగ్గరుండి పర్యవేక్షిస్తూ పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.గ్రామ ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. రోడ్లు పూర్తయిన తర్వాత గ్రామంలో వర్షాకాలంలో ఎదురయ్యే బురద సమస్యలు తగ్గడంతో పాటు ప్రజలకు సులభంగా రాకపోకలు సాగించడానికి వీలవుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ఏ. రాజు మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి నిధులను సమర్థంగా వినియోగించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. నిర్మాణ పనులు నాణ్యతతో పాటు సమయానికి పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.పెనికేరు గ్రామస్తులు కూడా గ్రామ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై సంతోషం వ్యక్తం చేస్తూ, స్వయంగా పనులను పర్యవేక్షిస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న ఎంపీడీవో ఏ. రాజు సేవలను అభినందించారు. గ్రామంలో ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలని కోరుచున్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ,సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

# పెద్దలను గౌరవించడంలో సంస్కారం చాటిన విద్యార్థినీలు

హెచ్.డబ్ల్యూ.ఓ జయలక్ష్మికి అంబేద్కర్ చిత్రపటం బహుకరణ



**యర్రగొండపాలెం,) మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు సామాజిక స్పృహను పెంపొందించడంలో గురువుల పాత్ర కీలకమని యర్రగొండపాలెం గిరిజన సంక్షేమ ప్రభుత్వ బాలికల వసతి గృహం విద్యార్థినులు చాటారు.యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో ఉన్న వసతి గృహంలో ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్సర పరీక్షలు ముగుస్తున్న సందర్భంగా ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.తమ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ (హెచ్.డబ్ల్యూ.ఓ) సిహెచ్. జయలక్ష్మి తమ పట్ల చూపుతున్న ఆదరణకు,అందిస్తున్న ప్రోత్సాహానికి కృతజ్ఞతగా విద్యార్థినులు ఒక అరుదైన బహుమతిని ఎంచుకుని కానుకగా సమర్పించారు.భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాన్ని ఆమెకు జ్ఞాపికగా అందజేసి తమ గౌరవాన్ని చాటుకున్నారు.హాస్టల్ జీవితంలో తల్లిలాంటి ఆదరణ అందిస్తూ,చదువుపై శ్రద్ధ పెరిగేలా చేస్తున్న జయలక్ష్మి సేవలను విద్యార్థినులు కొనియాడారు. అంబేద్కర్ చిత్రపటాన్ని బహుమతిగా ఇవ్వడం ద్వారా,ఆయన చూపిన చదువు,విజ్ఞానం అనే మార్గంలో తాము పయనిస్తామని విద్యార్థినులు సంకేతమిచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థినుల నుంచి ఈ గౌరవాన్ని అందుకున్న హెచ్.డబ్ల్యూ.ఓ జయలక్ష్మి ఉద్వేగానికి లోనయ్యారు.విద్యార్థినులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆమె వారిని దీవించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది మరియు ఇంటర్మీడియట్ విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల ఆలోచనా ధోరణిని పలువురు అభినందిస్తున్నారు.

# పేదల ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటీన్ లు మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు

ఈవారం దాతలు గల్లా రాము, నాగం వెంకటపతి



**కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ఈ వారం దాతలు గోకవరం మండలం భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ చైర్మన్ గల్లా రామచంద్రరావు (రాము) తంటికొండ విద్యా కమిటీ చైర్మన్ నాగ వెంకటపతి ల ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ వారం అన్న క్యాంటీన్ కు ముఖ్యఅతిథిగా జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీనుమణి బాబు, హాజరై పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు గోకవరం మండలం టిడిపి యువనేతలు గళ్ళ రాము, నాగం వెంకటపతి ల ఆర్థిక సహాయం అందజేశారని గత వైసిపి ప్రభుత్వం అన్నా క్యాంటీన్ రద్దు చేస్తే అప్పటినుంచి ఎమ్మెల్యే నెహ్రూ, నవీన్ ఆధ్వర్యంలో ఉచిత అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని తొందర్లోనే ప్రభుత్వ అన్న క్యాంటీన్ ప్రారంభమవుతుందని ఈవారం 500 మందికి అన్నదానం నిర్వహించమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి, టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, పిలా మహేష్, దాపర్తి సీతారామయ్య, వేములకొండ జోగారావు, వెలిశెట్టి బుజ్జి, కోడూరి రమేష్, చెలికాని హరిగోపాల్, వానశెట్టి శ్రీను, కుప్ప తాతారావు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

మంగళవారం 10-03-2026

# పదో తరగతి విద్యార్థులకు పరీక్షా కిట్లు

# ఉత్తమ ఫలితాలే లక్ష్యమంటున్న ఆదివాసీ జేఏసీ

**దేవీపట్నం, మార్చి 09;(అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధి లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ మరియు ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ (ఏటీఏ) ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా కిట్లు అందజేశారు. దేవీపట్నం మండల పరిధిలోని ఇందుకూరు గ్రామ పంచాయతీకి చెందిన ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర నాయకులు తెల్లం శేఖర్, కారం రామన్నదొర మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు విద్యలో ముందంజ వేయాలని, పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడం ద్వారా తమ గ్రామానికి, తల్లిదండ్రులకు మరియు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన పరీక్షా సామగ్రి అందించడం ద్వారా వారికి ప్రోత్సాహం కలిగించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో చదువుతున్న 18 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్షా కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో



చదువుకుని రాష్ట్ర స్థాయిలో మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. దేవీపట్నం మండలానికి గౌరవం తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ (ఏటీఏ) మండల నాయకులు చిచ్చడి శేషారావు, సోడే కన్నం రాజు మాట్లాడుతూ విద్యార్థులు తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుని



కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు. విద్యే గిరిజన సమాజ అభివృద్ధికి ప్రధాన సాధనమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ. వెంకటేశ్వరరావు (శ్రీనివాస్), కె. కృష్ణారెడ్డి, చవలం సత్యనారాయణ దొర, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్భవతులు వైద్య పరీక్షలకు వస్తే కష్టాలు....!!

సి.పి.ఎం పార్టీ డిమాండ్....!!



**నందికొట్కూరు మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు గర్భవతులు ప్రత్యేక పరీక్షలు చేయించేందుకు భారీగా తరలివచ్చారు. వీరికి సౌకర్యాలు కల్పించాల్సిన వైద్య అధికారులు పట్టించుకోకపోవడం తో త్రివర ఇబ్బందులు పడ్డారు.ప్రతినెల 9,వ తేదీన గర్భవతులకు పరీక్షలు నిర్వహించి వారికి సంబంధించిన రోగాలకు సంబంధించి వైద్యపరీక్షలు,మాత్రలు,టానిక్ లు ఇవ్వడం జరుగుతుంది.నందికొట్కూరు మండలం తో పాటు వివిధ మండలాల నుండి భారీగా గర్భవతులు తరలివచ్చారు.డాక్టర్ ఒక్కతే ఉండడం వల్ల గర్భిణీలు గంటల కొద్ది క్యూలో నిలబడాల్సి వచ్చింది,గర్భిణీలు కూర్చోడానికి కుర్చీలు లేవు,త్రాగేందుకు నీరు లేక అల్లాడిపోయారు అని ఈ విషయాన్ని గర్భిణీ మహిళలు సి.పి.ఎం పార్టీ నాయకుడు పీ.పక్కిరిసాహెబ్,సోషల్ వర్కర్ నాయకురాలు శోభారాణి దృష్టికి తీసుకుపోవడంతో వారు వెంటనే ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి పరిశీలించగా పలు ఆసక్తి కరమైన వి వెలుగులోకి వచ్చాయి.ఈ సందర్భంగా సి.పి.ఎం నాయకులు పి.పక్కిరిసాహెబ్ సోషల్ వర్కర్ నాయకురాలు శోభారాణి మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ బాగున్న అందులో సిబ్బంది లేక రోగులు వర్ణ తీతముగా ఉన్నాయన్నారు.ఓపి రాసేందుకు ఎవరు లేక అక్కడే ఉన్న సెక్యూరిటీ గార్డు పేషంట్ల కు ఓపీలు రాయడం విశేషం అన్నారు.ఇప్పటికైనా జిల్లా వైద్య అధికారులు స్పందించి గర్భిణీలు ఇబ్బందులు పడకుండా సౌకర్యాలు కల్పించాలి.అదేవిధంగా హాస్పటల్లో పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలని వారు డిమాండ్ చేశారు.ప్రభుత్వ హాస్పిటల్ కమిటీ సభ్యులైన వీటిపై చర్యలు తీసుకోవాలన్నారు,లేనిపక్షంలో సి.పి.ఎం పార్టీ ఆధ్వర్యంలో వచ్చే నెల 9న వచ్చే గర్భవతులతో ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గర్భవతులు హామీన,పూర్ణిమ,చిన్నారి,రామేశ్వరమ్మ,అనురాధ, బీబీ,తదితరులు,గర్భిణీలు పాల్గొన్నారు.

## అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలి...!!

వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు ఏ.రాజు డిమాండ్...!!



**నందికొట్కూరు మార్చి 08 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు మండలం శాసనకోట గ్రామంలో పోస్ట్ ఆఫీస్ లో రైతాంగానికి నష్టం కలిగించే అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని ద్రౌపది ముర్మ కి పోస్టు ద్వారా కొరియర్ పంపడం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకుడు ఏ.రాజు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికాతో వాణిజ్య ఒప్పందం చేసుకోవడం మూలంగా భారతదేశంలోని 20 కోట్ల మంది రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆయన తెలియజేశారు.ప్రధానంగా మొక్కజొన్న,పత్తి,గోధుమలు, సోయాబీను, పండ్లు,కూరగాయలు,పాడి పరిశ్రమ రైతులపై వీటి ప్రభావం పడుతుందన్నారు.కావున అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే ఉపసరించుకోవాలని అందుకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో శాతనకోట రైతులు వలి,లక్ష్మన్న,మద్దిలేటి, రంగస్వామి,బి.మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## మొల్లేరు పంచాయతీకి గౌరవం ఉత్తమ ప్రెసిడెంట్ అవార్డు అందుకున్న కుంజం లక్ష్మి



**గంగవరం, మార్చి 09;(అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా నియోజకవర్గంలోని మొల్లేరు గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ కుంజం లక్ష్మి తన సేవాభావం, గ్రామాభివృద్ధి పట్ల చూపుతున్న నిబద్ధతకు గుర్తింపుగా "ఉత్తమ ప్రెసిడెంట్" అవార్డును అందుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే శిరీష దేవి చేతుల మీదుగా ఈ అవార్డు ప్రదానం చేయడం విశేషంగా నిలిచింది. మొల్లేరు పంచాయతీ అభివృద్ధి కోసం కుంజం లక్ష్మి నిరంతరం కృషి చేస్తూ గ్రామ ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేస్తున్నారు. గ్రామంలో తాగునీటి సదుపాయం, రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్ సౌకర్యాల మెరుగుదల వంటి అనేక కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని గ్రామాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న కుంజం లక్ష్మి సేవలను గుర్తిస్తూ ఈ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు కుంజం లక్ష్మిని అభినందించారు. ఆమె నాయకత్వంలో మొల్లేరు పంచాయతీ మరింత అభివృద్ధి సాధిస్తుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి కోసం ఆమె చేస్తున్న సేవలు ఇతర ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు పేర్కొన్నారు. మొల్లేరు పంచాయతీకి మంచి పేరు తీసుకువచ్చేలా కుంజం లక్ష్మి అందుకున్న ఈ అవార్డు గ్రామానికి గర్వకారణంగా నిలిచింది.

## వైసీపీ కాకినాడ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా రాచర్ల రమేష్

అభినందించిన వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు,బదిరెడ్డి గోవింద్



**ఏలేశ్వరం,(అఖండభూమి న్యూస్ మార్చి 9 ):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం నగర పంచాయతీకి చెందిన రాచర్ల రమేష్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు ఆదేశాలతో వైసీపీ అధిష్టానం నియమించడంతో కిర్లంపూడిలో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా రాచర్ల రమేష్ ని గిరిబాబు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్బంగా గిరిబాబు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్ళా,క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని రమేష్ కి సూచించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీ విజయం కోసం కష్టపడి పని చేస్తానని,నాపై నమ్మకంతో ఇచ్చిన పదవికి వన్నె తెచ్చే విధంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా రాచర్ల రమేష్ ని ఏలేశ్వరం టౌన్ వైసీపీ అధ్యక్షులు శిడగం వెంకటేశ్వరరావు,వైసీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి బదిరెడ్డి గోవింద్,పేకల జాన్ బాబు,సఖిరెడ్డి బుజ్జి ,లోగీసు శేఖర్,సిరిపురపు రాజేష్ తదితరులు అభినందించారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించండి...!!ఏ.ఐ.టీ.యూ.సీ...!!



**నందికొట్కూరు మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని ఏ.ఐ.టి.యు.సి నంద్యాల జిల్లా అధ్యక్షులు వి రఘురామమూర్తి ప్రభుత్వం డిమాండ్ చేశారు.స్థానిక నందికొట్కూరు పట్టణంలోని భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ కి స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునర్ ప్రారంభిస్తామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని కోటవీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును విస్మరించడం చాలా బాధాకరమన్నారు కూటమి ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీని అమలు చేయకుండా మునిగే నక్కపై తాటికాయ పట్టేట్టు భవనిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి డబ్బును 200 కోట్లు ఇతర వాటికి ఉపయోగించుకోవడం చాలా బాధాకరమన్నారు ప్రభుత్వం కార్మికులను దృష్టిలో ఉంచుకొని సంక్షేమ బోర్డు పరిహారం కోసం దరఖాస్తు చేసుకున్న 47 వేల మంది కార్మికులకు పెళ్లి కానుక,స్కాలర్షిప్ లు,ఎక్స్ గ్రేసియా,ప్రసూతి కాన్పుల డబ్బులు,ప్రమాద బీమా,ఆక్సిడెంట్ గురైన వారి వైద్య ఖర్చులు తదితర పరిహారం మంజూరు చేయాలన్నారు.55 సంవత్సరాలు దాటిన భవనిర్మాణ కార్మికులకు సామాజిక పెన్షన్ నెలకు 8000 మంజూరు చేయాలని భవనిర్మాణ కార్మికులకు సహజ మరణానికి 10 లక్షలు ప్రమాద బీమా 20 లక్షలు మంజూరు చేయాలన్నారు గదా రాష్ట్ర ప్రభుత్వం మరియు ఆంధ్రప్రదేశ్లోని కోటయ్య ప్రభుత్వం వాడుకున్న కార్మికుల సొమ్మును సంక్షేమ బోర్డుకు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో తెలియజేసి నాయకులు హంద్రీనీవా శ్రీనివాసులు,పటాన్.మౌలాలి, నాగశేషులు,షేక్.జిలాని, రామాంజనేయులు,బషీర్,సరిఫ్,తదితరులు ఉన్నారు.

## సేవ రత్న అవార్డు తీసుకున్న ఆశ వర్కర్ భాగ్యవతి




**గండేపల్లి మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గండేపల్లి లో ఆశ వర్కర్ గా పనిచేస్తున్న నొక్కు భాగ్యవతి సేవలను గుర్తించిన వందన యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పులి ప్రసాద్ సేవ రత్న అవార్డుకు ఎంపిక చేసి పరిణయ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో సేవ రత్న అవార్డు అందజేసినారు అనంతరం భాగ్యవతి మాట్లాడుతూ సేవ రత్న అవార్డు ఇచ్చి నా మీద మరింత బాధ్యతలు పెంచినారు నాకు ఈ అవార్డు ఇచ్చిన వందనాలు యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పులి ప్రసాద్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు

# కురుమూర్తి స్వామి సన్నిధిలో వేగవంతంగా అభివృద్ధి పనులు

దిగుడు మెట్లు, రేకుల షెడ్‌లు, డ్రైనేజీ కాలువ నిర్మాణం

భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు చర్యలు

**మహబూబ్ నగర్, మార్చి 08 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవంగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. దేవస్థానం పాలకమండలి ఆధ్వర్యంలో దాతల సహకారంతో పలు నిర్మాణ పనులు చేపట్టగా ప్రస్తుతం అవి ముమ్మరంగా సాగుతున్నాయి. స్వామివారి సన్నిధికి వెళ్లే భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా కొత్తగా దిగుడు మెట్ల మార్గం ఏర్పాటు చేస్తున్నారు. కొండపైకి వచ్చే భక్తులకు సులభంగా స్వామి దర్శనం కలిగేలా ఈ మెట్ల దారి నిర్మాణం చేపట్టినట్లు దేవస్థానం సిబ్బంది తెలిపారు. ఈ పనులు దాదాపు పూర్తికావచ్చిన నేపథ్యంలో అతి త్వరలోనే భక్తుల వినియోగానికి అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. ఇక దేవస్థానం పరిసరాల్లో భక్తులకు ఎండవానల నుండి రక్షణ కల్పించేందుకు కొత్తగా రేకుల షెడ్‌ల నిర్మాణం కొనసాగుతోంది. ముఖ్యంగా దేవస్థానం మైదానంలో దాసంగాల కోసం ప్రత్యేకంగా రేకుల షెడ్



ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి. ఈ షెడ్‌ల నిర్మాణం పూర్తయిన తర్వాత ఉత్సవాల సమయంలో భక్తులకు విశ్రాంతి తీసుకునేందుకు అనుకూలంగా ఉండనుంది. అదేవిధంగా స్వామివారి గుండం సమీపంలో కూడా పలు అభివృద్ధి పనులు చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే సందర్భాల్లో నీరు నిల్వ ఉండకుండా ఉండేందుకు కొత్త డ్రైనేజీ కాలువ నిర్మాణం ముమ్మరంగా కొనసాగుతోంది. దేవస్థానం పరిసర ప్రాంతాలు పరిశు



భ్రంగా ఉండేలా ఈ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. దేవస్థానం అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకరిస్తుండటం సంతోషకరమని, భవిష్యత్తులో కూడా భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని దేవస్థానం పాలకమండలి సభ్యులు తెలిపారు. అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత కురుమూర్తి స్వామి సన్నిధికి వచ్చే భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కలుగుతుందని వారు పేర్కొన్నారు.

## సోమవారం గ్రామంలో పర్యటించిన కేంద్ర బృందం





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మార్చి 08 (అఖండ భూమి న్యూస్):** గుడ్ గవర్నెన్స్ భాగంలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన నాపవరం మండలంలో గల శృంగవరం గ్రామంలో సోమవారం ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర బృందం పర్యటించింది బృందం రాకతో గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు రహదారులపై ముగ్గులు వేసి గ్రామాన్ని ఆకర్షణీయంగా అలంకరించి బృందానికి స్వాగతం పలికారు ఈ సందర్భంగా కేంద్ర బృందం టీం డాక్టర్ జావిద్ నబి. డి దేవేంద్ర కుమార్ ఓ ఎన్ డి శ్రీనాధులు గ్రామంలో పర్యటించి పంచాయతీ నిర్వహణ గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించి ముఖ్యంగా వాట్సాప్ గవర్నెన్స్ స్వర్ణ పంచాయితీ వంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు విధానాన్ని అధికారులకు వివరించారు గ్రామంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు పారిశుద్ధ్యం మౌలిక వసతులపై కూడా బృందం సమాచారం సేకరించి కేంద్ర బృందం సమర్పించే నివేదిక ఆధారంగా గుడ్ గవర్నెన్స్ అవార్డును ప్రకటించనున్నారు ఈ భాగంలో విజేతగా శృంగవరం గ్రామం ఎంపిక అయితే కేంద్ర గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ నుంచి కోటి రూపాయలు ప్రోత్సాహక నిధి మంజూరు చేయనున్నారు అలాగే పంచాయతీ సర్పంచ్ కార్యదర్శిని ఢిల్లీకి ఆహ్వానించే రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేయనున్నట్లు అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ పి నారాయణమూర్తి డిపిఓ సందీప్ డి డి ఓ నాగలక్ష్మి ఎంపీడీవో ఎంఎస్ శ్రీనివాస్ రావు డిప్యూటీ ఎంపీడీవో కే మూర్తి బాబు ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ టిడిపి నాతవరం మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ మాజీ ఎంపీపీ లు పారుపల్లి కొండబాబు నేతల విజయ్ కుమార్ పులబాల ఎర్రయమ్మ ఎంపిటిసి కాళ్ల పార్వతి పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరావు ఏపీఎం కనకరాజు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దేవ దత్తు హౌసింగ్ ఏఈ జోగారావు గ్రామ ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కామారెడ్డి ప్రజావాణి లో అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 9 (అఖండ భూమి న్యూస్);** జిల్లా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి 97 దరఖాస్తులు సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రజల నుండి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, భూ సంబంధిత, సంక్షేమ పథకాలు , ఇతర సమస్యల పై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్లు విక్టర్ మధుమోహన్ లకు దరఖాస్తులు సమర్పించారు. ప్రతి దరఖాస్తును కలెక్టర్ ఓపికగా స్వీకరించి సంబంధిత శాఖ అధికారులకు అందిస్తూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యత గా తీసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లా అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు సకాలం లో పాల్గొనాలని, ప్రత్యేకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, అన్ని కార్యక్రమాలలో అందరూ పాల్గొనాలని పరిశుభ్రత లో జిల్లాను ముందుంచాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అమలు జరుగుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్న నేపథ్యం లో ఈ కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా స్థాయి పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీవోలు) మండల పంచాయతీ అధికారులు (ఎంపీ ఓ లు)ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పేరుకుపోయిన ఘన వ్యర్థాలను (సోల్యూడ్ వాటర్ వాటర్) తొలగించడం, ఈ-వేస్ట్ సేకరణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం , వాటిని శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అలాగే పల్లె ప్రకృతి వనాలలో ఉన్న సదుపాయాల నిర్వహణ, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అన్ని సంబంధిత అధికారులు తమ పరిధిలోని గ్రామ పంచాయతీలను సందర్శించి, నిర్వహిస్తున్న కార్యక్రమాలను పరిశీలిస్తూ వాటిలో పాల్గొనాలని సూచించారు. నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను ఎప్పటికప్పుడు పంపించాలని, అన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండల పంచాయతీ అధికారులు రోజువారీ నివేదికను **(Daily Report)** నిర్దేశించిన ఫార్మాట్‌లో సంతకాలతో సమర్పించాలని ఆదేశించారు. జిల్లా స్థాయి పంచాయతీ అధికారులు నిర్దేశించిన ఫార్మాట్‌లో సమాచారాన్ని సేకరించి, సకాలం లో జిల్లా పంచాయతీ అధికారుల కార్యాలయానికి సాఫ్ట్ కాపీతో పాటు సంతకాలతో కూడిన హార్డ్ కాపీని సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని గ్రామాల్లో సమర్థవంతంగా అమలు చేసి, పరిశుభ్రత పరంగా జిల్లాను ముందుండేలా అధికారులు కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి చెత్త తొలగింపు, ఘన వ్యర్థాల నిర్వహణ వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి పట్టణాభివృద్ధి సహకరించండి మున్సిపల్. రెవెన్యూ అధికారులు

పట్టణంలో ముమ్మరంగా ఆస్తి పన్ను వసూళ్ల కార్యక్రమలు



**చిలకలూరిపేట మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** స్థానిక మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు ఆదేశాల మేరకు, మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ సుబ్బారావు సూచనలతో మున్సిపల్ అధికారులు పన్నుల వసూలు కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకోవడంతో, బకాయిల వసూలుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు వెల్లడించారు.ఈ సందర్భంగా మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ లు గిరిబాబు,ఖాదర్ లు, డిమాండ్ కు తగ్గకుండా పన్ను వసూళ్లు చేసేందుకు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నట్లు వారు తెలిపారు సోమవారంనాడు కూడా లక్షల రూపాయల పన్ను వసూలు చేసినట్లు వారు పేర్కొన్నారు. పట్టణ ప్రజలు తమ ఆస్తి పన్ను తదితర బకాయిలను సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని రెవిన్యూ అధికారులు కోరారు. వీరితో పాటు సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

## ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఐ.ఏ.ఎస్..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 08 (అఖండ భూమి న్యూస్):** సోమవారం కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రధాన మంత్రి - సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టి జి ఆర్ ఈ బి సి ఓ ఆధ్వర్యంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమ లో భాగంగా పీఎం - సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ప్రతీ విద్యుత్ వినియోగదారుడు తమ ఇళ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవాలని, కర్బన ఉద్గారాలు జీరో స్థాయికి తేవాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపల్ పరిధిలో అవగాహన కల్పించాలని సూచించారు. మూడు కిలోవాట్ల సోలార్ పలకలు ఏర్పాటు చేసుకొంటే కేంద్ర ప్రభుత్వం రూ.78 వేలు సబ్సిడీ అందిస్తుందని, దాంతో పాటు ప్రతీ నెలా రూ.2 వేల విద్యుత్ బిల్లు అదా చేయవచ్చని తెలిపారు. పెట్టుబడి 5 సంవత్సరాల్లో తిరిగి వస్తుందని అన్నారు. సోలార్ విద్యుత్ పర్యావరణ హితమని తెలిపారు. మిగులు విద్యుత్ ను గ్రిడ్ కు ఇస్తూ అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చని , ఈ పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్-రెవెన్యూ .వి. విక్టర్, ఏ సి ఎల్ బి మధుమోహన్ , జిల్లా ప్రజా సంబంధాల అధికారి ఎస్ ఏమిటి. తిరుమల, టి జి ఆర్ ఈ సి ఓ జిల్లా మేనేజర్ జు. రమణ, ఏ ఎఫ్ ఓ జగదీప్ రామ్ పాల్గొన్నారు.

## విధ్యార్థులకు నగదు బహుమతి అందించిన టిడిపి నేత పర్వత సురేష్



**శంఖవరశీ మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం శంఖవరంలో గల ఎపి మోడల్ స్కూలుకు చెందిన 6గురు విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ లో ప్రతిభ చాటగా, వారిని మరింతగా ప్రోత్సాహించేందుకు ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ కొంత నగదును బహుమతిగా అందించారు. స్థానిక మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ ఏ వీరరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన సమావేశానికి పర్వత సురేష్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా సురేష్ మాట్లాడుతూ ఎన్ఎంఎంఎస్ లో ప్రతిభ చాటడం ద్వారా శంఖవరం గ్రామానికి, మోడల్ స్కూలుకు పేరు, ప్రఖ్యాతలు తీసుకొచ్చారని, ఇదే స్ఫూర్తిని ఉపాధ్యాయులు, విద్యార్థులు సమిష్టి కృషితో విద్యార్జనలోనూ తమ ప్రతిభ చూపడం ద్వారా మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఎమ్మెల్యే సత్యప్రభ సూచనల మేరకు ఎన్ఎంఎంఎస్ విద్యార్థులకు మరింత ప్రోత్సాహం అందిస్తామని, సంఖ్య పెరిగేకొద్దీ ప్రోత్సాహ బహుమతి పెంచుతానన్నారు. ఈ ఏడాది ఎన్ఎంఎంఎస్ లో ప్రతిభ చాటిన 6మంది, వచ్చే ఏడాదికి 60మంది కావాలని, దీనికి ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల ప్రతిభ ఉండాలన్నారు. కూటమి ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు మౌళిక సౌకర్యాల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కిరణ్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు టిడిపి నేతలు బొర్రా వాసు, పడాల కృష్ణమూర్తి, బొర్రా వరప్రసాద్, దాసరి రాకేష్, రౌతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దాహార్తితో అల్లల్లాడుచున్న శంఖవరం ప్రజలు

ఆర్ డబ్ల్యుఎస్, పంచాయతీ అధికారుల నిర్లక్ష్యమే ప్రజలకు శాపమా...

ఎంపిడిఓకు పిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త మేకల కృష్ణ



**శంఖవరం మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** వేసవి కాలం ఆరంభంలోనే శంఖవరం ప్రజలు తాగునీటి కటకటలతో గొంతెండి దాహార్తితో అల్లల్లాడుచున్నారు. ప్రతీ ఏడాది ఇది సాంప్రదాయమనాలో లేక ఆర్డబ్ల్యుఎస్ అధికారులు, పంచాయతీ అధికారుల నిర్లక్ష్యమనాలో గాని ప్రజలకు తాగునీటి కష్టాలు చూపిస్తున్నారు. దీనిపై శంఖవరం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త మేకల కృష్ణ, బొమ్మిడి చిట్టిబాబు స్థానిక ఎంపిడిఓ కిశోర్ కు సోమవారం పిర్యాదు చేసారు. వివరాలలోకి వెళ్తే... మండల కేంద్రం శంఖవరంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గల వాటర్ ట్యాంక్ నుండి సిబ్బంది వీధి, కృష్ణాలయం వీధి, మధ్యవీధి ప్రజలకు ప్రతీ ఏడాది ఫిబ్రవరి, మార్చి నెలల్లో మోటార్లు రిపేర్లు అని, ఎండల వల్ల టాంకులకు నీరు అందడం లేదనే నెపంతో వారం నుండి పది రోజుల పాటు తాగునీరు అందించడం లేదని కృష్ణ ఆరోపించారు. ఇప్పటికే శంఖవరం గ్రామంలో గడిచిన పది రోజులుగా తాగునీరు లేక పైన పేర్కొన్న మూడు వీధుల ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారన్నారు. దీనిపై పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నప్పటికీ ఫలితం లేదని, సంబంధిత ఆర్ డబ్ల్యుఎస్ అధికారులు గ్రామంలో ప్రజల తాగునీటి కష్టాలు పట్టించుకున్న దాఖలాలు కనపడలేదని కృష్ణ, చిట్టిబాబు ఎంపిడిఓకు పిర్యాదు చేసారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, శంఖవరం ప్రజల తాగునీటి కష్టాలను గుర్తించి, తక్షణమే పనులు చేపట్టి, తాగునీటికి శాశ్వత పరిష్కారం చూపాలని కృష్ణ కోరారు.

## తహసీల్దార్ కార్యాలయంలో పీజీఆర్ఎస్ ఫిర్యాదుల స్వీకరణ

తహసిల్దార్ మురళి బాబు



**కొయ్యురు అల్లూరి జిల్లా మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన కొయ్యూరు తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పీజీఆర్ఎస్ గ్రీవెన్స్ ) సోమవారం నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని వివిధ శాఖల అధికారుల సమక్షంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సంధర్భంగా మొత్తం 6 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు . వాటిలో 4 సర్వే సంబంధిత సమస్యలు, 1 భూసరిహద్దు వివాదం, 1 రికార్డ్ ఆఫ్ రైట్స్ (అర్ఓఆర్ ) సమస్యకు సంబంధించినవని తెలియజేశారు. అలాగే ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జేడీవి ప్రసాద్, హౌసింగ్ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ గోవిందు. తోపాటు వివిధ శాఖల అధికారులు ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కరించేందుకు రెవిన్యూ క్లినిక్ కార్యక్రమం. తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు



**మాచవరం మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** రైతుల యొక్క దీర్ఘకాలిక భూ సమస్యలను పరిష్కరించేందుకే రెవిన్యూ క్లినిక్ కార్యక్రమమని మాచవరం మండల తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రైతులు భూ సమస్యలపై తమ కార్యాలయానికి అర్జీ అందజేసిన 15 రోజుల్లోగా సమస్యలను పరిష్కరిస్తామన్నారు రైతులు ఇచ్చినటువంటి అర్జీలో అన్ని రకాల ధ్రువపత్రాలు సక్రమంగా ఉండాలని అప్పుడే రెవిన్యూ అధికారులు దానిపై విచారణ జరిపి రైతులకు న్యాయం చేస్తారని తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు అన్నారు . ఈ కార్యక్రమంలో రైతులు అందించిన అర్జీలు సక్రమంగా లేకపోయినా వెంటనే వారికి తెలియజేసి సరియైన ధ్రువపత్రాలను రెవెన్యూ అధికారులకు అందజేయాలన్నారు.రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాన్ని అన్ని గ్రామాల రైతులు వినియోగించుకోవాలని తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు సూచించారు

## పలువురిని పరామర్శించిన వైసీపీ నాయకులు ముదునూరి

రమాదేవి కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం



**ప్రత్తిపాడు, మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ సాయంచేయాలనే సంకల్పం ప్రతి ఒక్కరికీ ఉండాలని నియోజకవర్గ వైసీపీ నాయకులు మరియు నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు,ఎంఎంఆర్ ఫస్ట్ అధినేత ముదునూరి మురళీ కృష్ణంరాజు చెప్పారు.మండలంలోని ధర్మవరం గ్రామంలో చిలకలపల్లి రాంబాబు భార్య రమాదేవి ఇటీవల ఆకాల మృతి చెందారు.దీంతో విషయం తెలుసుకున్న మురళీ రాజు వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.ఐదు వేలు ఆర్థిక సాయం అందించారు.భవిష్యత్తులో రాంబాబు ఇద్దరు పిల్లలకు ఏ అవసరం వచ్చినా తమ ట్రస్ట్ నుండి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.అలాగే మర్రి రాముడు భార్య లక్ష్మి కుటుంబాన్ని,తూపాటి బుల్లచ్చయ్య భార్య పల్లయమ్మ కుటుంబీకులను కూడా పరామర్శించి ఆయా కుటుంబాల వారికి ప్రగడ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు,పోకనాటి శేషయ్య,మర్రి సుబ్బారావు,పోకనాటి నూకరాజు,జువ్వల దొరబాబు,దాడి పుత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సమస్యలపై కమిషన్ ఛైర్మన్ పర్యటన

అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆవేదన








**రంపచోడవరంనియోజకవర్గం, మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా చింతూరు మండలం లో పోలవరం జిల్లాలోని నాలుగు మండలాలకు చెందిన గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ సొళ్ల బొజ్జి రెడ్డి చింతూరు మండలాన్ని పర్యటించారు. పర్యటనలో భాగంగా చింతూరు మండల కేంద్రంలోని నరసింహాపురంలో ఉన్న గిరిజన అభివృద్ధి సంస్థ కార్యాలయంలో గిరిజనులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గిరిజనులు తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలను కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులైన కుటుంబాలకు భూముల సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని, విద్యా మరియు వైద్య సౌకర్యాలు సరిపడా లేవని, అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా అమలు కావడం లేదని గిరిజనులు తెలిపారు. అదేవిధంగా వేద భాషలకు లిపి ఉన్నట్లే లిపి లేని గిరిజన భాషలకు కూడా లిపి ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆదివాసీలు కోరారు. రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ ప్రకారం భాషలకు లిపి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన ప్రాంతాల్లో ఐదవ షెడ్యూల్ ప్రకారం అమలు చేసే ప్రభుత్వ పథకాలు గిరిజనులు మరియు గిరిజనేతరులకు సమానంగా అందేలా పాలన ఉండాలని కమిషన్ చైర్మన్ పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి వచ్చే నిధులు అందరికీ సమానంగా ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో పాల్గొన్న ప్రజలు చింతూరు మండలంలోని ప్రభుత్వ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించడం లేదని సభాముఖంగా ఫిర్యాదు చేశారు. పర్యటనకు మూడు రోజుల ముందుగానే సమాచారం అందించినప్పటికీ గిరిజన అభివృద్ధి సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదు సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు హాజరు కాకపోవడం పట్ల కమిషన్ చైర్మన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా గిరిజనులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజలు వివరించారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు గత ప్రభుత్వ కాలంలో సరైన ఆర్థిక సహాయం అందలేదని, ప్రస్తుత ప్రభుత్వంలో వారికి తగిన నిధులు విడుదల చేసి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరారు. అదేవిధంగా తులసిపాక -- సోకులేరు వాగుపై ప్రాజెక్టు నిర్మించాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేశారు. వర్షాకాలంలో వరదల కారణంగా పంట పొలాలు నష్టపోతున్నాయని తెలిపారు. పర్యటనలో భాగంగా చింతూరు మండలంలోని గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను చైర్మన్ సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహార వివరాలను తెలుసుకున్నారు. పాఠశాలలో స్నాన గదులకు తలుపులు లేకపోవడం, నీటి నిల్వ కోసం ట్యాంకు అవసరం ఉన్నట్లు గుర్తించారు. అలాగే పాఠశాలకు వైద్య అధికారి మరియు కాపలాదారు అవసరమని సూచించారు. తదుపరి నర్సాపురంలోని గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలను కూడా సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థులకు ఆట స్థలం అవసరమని ఉపాధ్యాయులు వివరించారు. విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. పాఠశాలలో మురుగు నీటి పారుదల సరిగా లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా గిరిజనులు వెల్లడించిన అన్ని సమస్యలను పరిశీలించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని కమిషన్ చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత కూడా పాల్గొన్నారు.

## గొలుగొండ మండల సర్వసభ్య సమావేశంలో రాజకీయ వాగ్వివాదం

-పాసుపుస్తకాలు బొమ్మలు, శిలాఫలకాలపై పేర్ల విషయంలో టిడిపి--వైసిపి నేతల మధ్య మాటల యుద్ధం

- ప్రోటోకాల్ పాటించలేదన్న లేదన్న వైసీపీ ప్రజాప్రతినిధులు

- సర్పంచులకు ఆఖరి సమావేశం- ఘన సత్కారం






**గొలుగొండ మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండల సర్వసభ్య సమావేశం సోమవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో వాడివేడిగా జరిగింది. ఎంపీపీ గజ్జలపు మాణికుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు పలు అంశాలపై అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా టిడిపి, వైసిపి నాయకుల మధ్య కొంతసేపు మాటల యుద్ధం చోటుచేసుకుంది. తహసీల్దార్ కాకర నూకరాజు రీ సర్వే అంశంపై మాట్లాడుతుండగా వైసిపి నేతలు అడ్డుతగిలి పాత విధానంలోనే సర్వే చేస్తున్నారా అని ప్రశ్నించారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో జరిగిన సర్వే సరైనదే కాదా అని నిలదీశారు. దీనిపై నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ స్పందిస్తూ రైతులకు ఇచ్చిన పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్ బొమ్మలు ముద్రించారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజముద్రతో కూడిన పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. దీనికి ప్రతిగా వైసిపి ప్రజాప్రతినిధులు బొమ్మలు ఉన్నంత మాత్రాన భూములు జగన్వి అయిపోతాయా అంటూ ఎదురు ప్రశ్నించడంతో సమావేశంలో ఉద్రిక్తత నెలకొంది. అలాగే పంచాయతీల్లో జరిగే అభివృద్ధి పనుల శిలాఫలకాలపై స్థానిక సర్పంచులు, ఎంపీటీసీల పేర్లు ఉండాలని వైసిపి ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఏమైనా సమావేశాలు జరిగినప్పుడు ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానాలు ఇవ్వలేదన్నారు. దీనికి టిడిపి సర్పంచులు స్పందిస్తూ వైసిపి ప్రభుత్వం ఉన్నప్పుడు మా పేర్లు ఎందుకు శిలాఫలకాలపై పెట్టలేదని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో ఇరు వర్గాల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. పరిస్థితిని గమనించిన ఎంపీడీవో శ్రీనివాసరావు సభ సజావుగా సాగాలని విజ్ఞప్తి చేయడంతో వివాదం సద్దుమణిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో నూకరాజు మాట్లాడుతూ మండలంలో రీ సర్వే పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, భూ సంబంధిత సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం పలు శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన నివేదికలను చదివి వినిపించారు. సర్పంచుల పదవీకాలం వచ్చే నెల 2వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాణికుమారి మాట్లాడుతూ సర్పంచులు పదవీకాలం ముగిసిందని ఇక్కడితో ఆగిపోకుండా ప్రజా సేవను కొనసాగిస్తూ ఉన్నత పదవులు అధిరోహించాలని సూచించారు. అనంతరం సర్పంచులను సాలువాలతో ఘనంగా సత్కరించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ఎస్వీ గిరిబాబు, వైస్ ఎంపీపీలు సుర్ల ఆదినారాయణ, జక్కు నాగమణి, చోద్యం కో-ఆపరేటివ్ అధ్యక్షుడు చిటికెల సాంబమూర్తి, చిడిగుమ్మల కో-ఆపరేటివ్ అధ్యక్షుడు సత్యనారాయణ, ఎంపీడీవో శ్రీనివాసరావు, సర్పంచులు, ఎంపీటీసీలు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన బాలికల హాస్టల్‌లో మెనూ అమలు లోపం...

వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్



**గోకవరం, మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం ప్రాంతంలో ఉన్న గిరిజన సంక్షేమ బాలికల హాస్టల్‌లో విద్యార్థినులకు అందించాల్సిన భోజన మెనూను సక్రమంగా అమలు చేయకపోవడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. హాస్టల్ నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న వార్డెన్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షుడు బత్తిన రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ విషయానికి సంబంధించిన వివరాలను ఆయన సోమవారం గోకవరంలో మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. గోకవరం పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో ఉన్న అర్షప్రియ జూనియర్ కళాశాలకు అనుబంధంగా గిరిజన విద్యార్థినుల కోసం రంపచోడవరం ఐటీడీఏ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్ నిర్వహించబడుతున్నదని తెలిపారు. గత కొంతకాలంగా ఈ హాస్టల్‌లో వార్డెన్‌గా పనిచేస్తున్న వ్యక్తి విద్యార్థినుల ఆహార విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. హాస్టల్‌లో విద్యార్థినులకు అందించాల్సిన మెనూను సక్రమంగా అమలు చేయకపోవడంతో పాటు అందిస్తున్న భోజనంలో నాణ్యత కూడా లేకపోవడం ఇటీవల జరిగిన అకస్మిక తనిఖీలో బయటపడిందన్నారు. ఇటీవల గోకవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గోవిందు హాస్టల్‌ను అకస్మికంగా తనిఖీ చేయగా, విద్యార్థినులకు అందిస్తున్న భోజనంలో నాణ్యత లోపాలు ఉన్నట్టు గుర్తించారని పేర్కొన్నారు. మెనూ ప్రకారం ఆహారం అందించడం లేదని, హాస్టల్‌లో నిల్వ ఉంచిన సరుకుల నుంచి దుర్వాసన వస్తున్నట్లు కూడా గుర్తించినట్లు తెలిపారు. ఈ విషయంపై ఎంపీడీవో హాస్టల్ వార్డెన్ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు చెప్పారు. హాస్టల్‌లో విద్యార్థినుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమని, గిరిజన బాలికల ఆరోగ్యం మరియు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని బత్తిన రామకృష్ణ కోరారు. ఇదే విషయాన్ని గిరిజన సంక్షేమ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, అవసరమైతే గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ దృష్టికి కూడా తీసుకెళ్లి చర్యలు తీసుకునేలా మానవ హక్కుల ఫౌండేషన్ తరఫున ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## మార్కాపురం జిల్లాకు కాటమరాజు జిల్లాగా నామకరణం చేయాలి

జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన అఖిలభారత యాదవ మహా సభ నాయకులు




**మాచవరం మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ మార్కాపురం జిల్లాకు కాటమరాజు జిల్లాగా నామకరణం చేయాలని అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు జింక నారాయణ యాదవ్ కోరారు. సోమవారం నరసరావుపేటలో పలనాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సంజన సిన్హా కు రిప్రజెంటేషన్ అందజేశారు ఈ సందర్భంగా చింక నారాయణ మాట్లాడుతూ ఆనాటి రాజుల కాలంలో యాదవ రాజులు మార్కాపురం ప్రాంతాన్ని రాజ్యాలు ఏలారని ఇటువంటి ప్రాంతానికి కాటమరాజు లేదా కాటమరాజు మార్కాపురం జిల్లాగా నామకరణం చేయాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు 13వ శతాబ్దంలో ప్రస్తుత నూతన మార్కాపురం జిల్లా పరిధిలోని కనిగిరి ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకొని పరిపాలించిన మహావీరుడు మరియు యాదవ రాజు అని అన్నారు అప్పట్లోనే హక్కుల కోసం నెల్లూరు చోళులతో పాలేరు నది ఒడ్డున యుద్ధం చేసి గెలిచిన ఘనత కాటమరాజు అన్నారు అటువంటి చరిత్ర కలిగిన కాటమరాజు పేరును మార్కాపురం జిల్లాకి పెట్టాలని తాము రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు వినతి పత్రం అందజేసిన వారిలో అఖిల భారత యాదవ మహాసభ పల్నాడు జిల్లా యూత్ అధ్యక్షులు జక్కుల కృష్ణ యాదవ్ రాష్ట్ర కార్యదర్శి కోక్కెర కొండలు యాదవ్ రాజుపాలెం ప్రసన్న తదితరులు ఉన్నారు

## లైమ్ సిటీగా పిడుగురాళ్ల పట్టణానికి ఎంతో పేరుంది

ఎమ్మెల్యే యరపతినేని






**మాచవరం మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** లైమ్ సిటీగా పిడుగురాళ్ల పట్టణానికి మంచి పేరు ఉందని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. సోమవారం సూర్యా సేమ్ 40 వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒక ఇండస్ట్రీని స్థాపించి ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం అలాగే కూలీలకు ఈ పరిశ్రమల్లో పనులు కల్పించి ఎంతో మంచి పని కల్పిస్తూ వారి జీవితాలకు కొత్త వెలుగునిస్తున్నారని అని ఈ సందర్భంగా అభినందించారు .40 సంవత్సరాలుగా దీర్ఘకాలికంగా ఈ ఇండస్ట్రీ నడుపుతున్న యాజమాన్యాన్ని అభినందించారు అనంతరం కార్మికులకు నూతన వస్త్రాలను బోనస్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ కొత్త వెంకట సుబ్బారావు సూర్య సేమ్ యాజమాన్యం కూటమి నాయకులు పాల్గొన్నారు

## స్టోన్ క్రషర్ల కాలుష్యంపై పిజిఆర్ఎస్లో కలెక్టర్కు ఫిర్యాదు



**రౌతులపూడి, మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండలంలోని తిరుపతమ్మ పేట, గుమ్మరేగుల, ములగపూడి లో ఉన్న స్టోన్ క్రసర్ల నుండి వెలువడుతున్న వాయు కాలుష్యం, నీటి కాలుష్యం వల్ల ప్రజలు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన పి జి ఆర్ ఎస్ లో కలెక్టర్కు పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు ఎం వి వి సత్యనారాయణ ఫిర్యాదు చేశారు. పొల్యూషన్ నిబంధనలు పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా క్రషర్స్ నడపడంపై పర్యావరణానికి పెనుముప్పు వాటిల్లుతుందని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై కేకేడి 202603091898 ఫిర్యాదు నెంబర్ నమోదు చేసి వచ్చే నెల ఎనిమిదో తేదీలోగా పరిష్కరించే గడువు తేదీగా పేర్కొని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ. ఈ కి ఆదేశించడమైనది.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసిన సచివాలయం ఏఎన్ఎంలు

సమస్యల పరిష్కారం కోరుతూ ఎంపీడీవోకు వినతిపత్రం




**గొలుగొండ మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలంలోని గ్రామ, వార్డు హెల్త్ సెక్రటరీలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గొలుగొండ ఎంపీడీవో శ్రీనివాసరావుకు మరియు మండల వైద్యాధికారి డా. శ్యామ్‌కుమార్‌కు సచివాలయం ఏఎన్ఎంలు వినతిపత్రం అందజేశారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన పనులతో పాటు ఇతర విభాగాల పనులు కూడా అప్పగించడంతో తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నామని వారు తెలిపారు. జీవో నెం.124ను తక్షణమే అమలు చేయాలని, వివిధ రకాల సర్వేలు మరియు అదనపు పనుల భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లు మంజూరు చేయాలని కోరారు. ఇంకా సరెండర్ లీవ్స్, సాధారణ సెలవుల మంజూరు విధానాన్ని సరళతరం చేయాలని, ఉద్యోగులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

అఖండ భూమి

మంగళవారం 10-03-2026

# బాల్య వివాహ రహిత జిల్లాగా అల్లూరి.





**జి.మాడుగుల, మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** బాల్య వివాహాల ముక్తి రథం ప్రచారం అల్లూరి జిల్లాలో వంద రోజుల పూర్తి చేసుకొని సోమవారం ముగించింది. ఈ సందర్భంగా అల్లూరి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లా గా మార్చేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహ ముక్తి రథం జిల్లా గ్రామాలు, పట్టణాల గుండా ప్రయాణిస్తూ బాల్యవివాహాలపై అవగాహన సందేశాన్ని ప్రజలకు విస్తృతంగా చేరవేసింది. బాల్యవివాహాల వ్యతిరేకంగా నిర్వహించిన ఈ కార్యక్రమం మూడు దశల్లో సాగింది. ఇందులో మతపెద్దలు, విద్యార్థులు, పంచాయతీలు మరియు వివాహాలకు సంబంధించిన సేవలందించే వ్యక్తులను భాగస్వాములుగా చేసుకున్నారు. ప్రజలకు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించి, సంబంధిత చట్టపరమైన నిబంధనల గురించి అవగాహన కల్పించారు.బాల్యవివాహం అనేది బాలలపై లైంగిక దాడికి సమానం చట్టం ప్రకారం ఇది శిక్షార్హమైన నేరమని అన్నారు. భారత ప్రభుత్వ మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రారంభించిన 100 రోజుల విస్తృత అవగాహన కార్యక్రమం కింద బాల్ వివాహ ముక్తి రథం జిల్లా గ్రామాలు మరియు పట్టణాల గుండా ప్రయాణిస్తూ బాల్యవివాహాలపై అవగాహన కల్పించింది. ఈ ముఖ్యమైన యాత్ర ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో, మా నిస్వార్థ ప్రయత్నాలకు ప్రజల నుంచి లభించిన స్పందన వల్ల బాల్యవివాహ రహిత అల్లూరి సీతారామరాజు జిల్లా మరియు బాల్యవివాహ రహిత భారత్ లక్ష్యాన్ని సాధించడానికి మేము చాలా దగ్గరగా ఉన్నామని తెలిపారు. సొసైటీ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ డెవలప్‌మెంట్ (రాజుజుణ) సంస్థ, దేశంలో బాలల రక్షణ మరియు బాలల హక్కుల కోసం పనిచేస్తున్న 250కి పైగా ఎన్‌జీఓలతో కూడిన అతిపెద్ద నెట్‌వర్క్ అయిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థకు భాగస్వామ్య ఎన్‌జీఓగా పనిచేస్తోంది. జిల్లాలో బాల్య వివాహ ముక్తి రథంను జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ 30 రోజుల కాలంలో రథం జిల్లాలో మొత్తం 1650 కిలోమీటర్లు ప్రయాణించింది. ఈ రథం 50 గ్రామాలకు చేరుకుని, బాల్యవివాహాల వ్యతిరేక ప్రచారంలో 18000మందిని భాగస్వాములుగా చేసింది. చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియాఉద్యమం ప్రారంభమై ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా, భారత ప్రభుత్వ మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ 2025 డిసెంబర్ 4న దేశవ్యాప్తంగా 100 రోజుల విస్తృత అవగాహన కార్యక్రమాన్ని ప్రకటించింది. ఈ కార్యక్రమంలో భాగంగా జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ భాగస్వామ్య ఎన్‌జీఓలు ముందుండి దేశవ్యాప్తంగా 439 జిల్లాల్లో 'బాల్య వివాహ ముక్తి రథంను ప్రారంభించి బాల్యవివాహాలపై అవగాహన కల్పించాయి. ఈ రథం గ్రామాలు మరియు పట్టణాల గుండా ప్రయాణిస్తూ బాల్యవివాహాల వల్ల ఆరోగ్యం, విద్య, జీవనోపాధిపై పడే ప్రతికూల ప్రభావాలను ప్రజలకు వివరించింది. అలాగే బాల్యవివాహం చట్టపరంగా శిక్షార్హమైన నేరమని స్పష్టం చేసింది. రథం ప్రధాన రహదారులు మరియు సులభంగా చేరగల ప్రాంతాల గుండా ప్రయాణించినప్పుడు, దూర ప్రాంత గ్రామాలకు మోటార్‌సైకిళ్లు మరియు సైకిళ్ల ద్వారా బృందాలు చేరుకుని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాయన్నారు.ఈ విధంగా బాల్యవివాహ రహిత అల్లూరి సీతారామరాజు లక్ష్యం చివరి గ్రామం వరకు చేరేలా చర్యలు తీసుకున్నారు. సొసైటీ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ డెవలప్‌మెంట్ (రాజుజుణ) డైరెక్టర్ వి. సన్యాసి రాజు ఈ 100 రోజుల అవగాహన కార్యక్రమాన్ని 'బాల్య వివాహ ముక్తి రథం'ను ఒక మార్పు తీసుకువచ్చిన ఉద్యమంగా అభివర్ణించారు. ఇది కేవలం ఒక ప్రతీకాత్మక యాత్ర కాదు. ఇది మార్పు సందేశాన్ని తీసుకెళ్లిన చలించే ఉద్యమం. ప్రజలు దీనిని స్వీకరించారు, అభినందించారు. నేడు నాగరిక ప్రపంచం మొత్తం బాల్యవివాహం ఒక సామాజిక దుష్ప్రవర్తన మాత్రమే కాదు, వివాహం పేరిట జరిగే బాలలపై లైంగిక దాడి అని అంగీకరిస్తోంది. ఇది చట్టపరంగా శిక్షార్హమైన నేరం. బాల్యవివాహం ఒక బాలిక జీవితంలో వికసించే అవకాశాలను నాశనం చేసి, పోషకాహార లోపం, నిరక్షరాస్యత, పేదరికం అనే దుష్చక్రంలోకి నెట్టేస్తుంది అన్నారు. ప్రభుత్వం, పరిపాలన మరియు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం ప్రజల ఉద్యమంగా మారిందని తెలిపారు. అందరి సహకారంతో బాల్యవివాహాల నిర్మూలనకు సంబంధించిన చట్టాలు, రక్షణ మరియు బాధ్యతపై సంకల్పాన్ని సమాజానికి తీసుకెళ్లామని, తద్వారా బాల్యవివాహ రహిత అల్లూరి సీతారామరాజు జిల్లా లక్ష్యం త్వరలోనే నిజం అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం మూడు దశల్లో నిర్వహించబడింది. మొదటి దశలో విద్యాసంస్థలను భాగస్వామ్యం చేశారు. రెండో దశలో మతపెద్దలను సంప్రదించి, పెళ్లి జరిపే ముందు వధువు మరియు వరుడి వయస్సును ధృవీకరించాలని, బాల్యవివాహాలను నిర్వహించకూడదని కోరారు. అలాగే క్యాటరర్లు, డెకరేటర్లు, బ్యాంకెట్ హాల్ యజమానులు, బ్యాండ్ సభ్యులు, గుర్రాల సరఫరాదారులు మరియు ఇతర వివాహ సేవలందించే వారిని సంప్రదించి బాల్యవివాహాలకు సేవలు అందించవద్దని సూచించారు. ఎందుకంటే బాల్యవివాహంలో ఏ రూపంలో పాల్గొన్నా చట్టపరమైన శిక్షకు గురవుతారని వారికి తెలియజేశారు. మూడో దశలో జిల్లాలోని పంచాయతీలలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లు ఉత్తమ ఫలితాలే లక్ష్యమంటున్న ఆదివాసీ జేఏసీ





**దేవీపట్నం, మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధి లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ మరియు ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ (ఏటీఏ) ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా కిట్లు అందజేశారు. దేవీపట్నం మండల పరిధిలోని ఇందుకూరు గ్రామ పంచాయతీకి చెందిన ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర నాయకులు తెల్లం శేఖర్, కారం రామన్నదొర మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు విద్యలో ముందంజ వేయాలని, పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడం ద్వారా తమ గ్రామానికి, తల్లిదండ్రులకు మరియు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన పరీక్షా సామగ్రి అందించడం ద్వారా వారికి ప్రోత్సాహం కలిగించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో చదువుతున్న 18 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్షా కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని రాష్ట్ర స్థాయిలో మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. దేవీపట్నం మండలానికి గౌరవం తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ (ఏటీఏ) మండల నాయకులు చిచ్చడి శేషారావు, సోడే కన్నం రాజు మాట్లాడుతూ విద్యార్థులు తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు. విద్యే గిరిజన సమాజ అభివృద్ధికి ప్రధాన సాధనమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ. వెంకటేశ్వరరావు (శ్రీనివాస్), కె. కృష్ణారెడ్డి, చవలం సత్యనారాయణ దొర, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## మొల్లేరు పంచాయతీకి గౌరవం ఉత్తమ ప్రెసిడెంట్ అవార్డు అందుకున్న కుంజం లక్ష్మి



**గంగవరం, మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా నియోజకవర్గంలోని మొల్లేరు గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ కుంజం లక్ష్మి తన సేవాభావం, గ్రామాభివృద్ధి పట్ల చూపుతున్న నిబద్ధతకు గుర్తింపుగా "ఉత్తమ ప్రెసిడెంట్" అవార్డును అందుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే శిరీష దేవి చేతుల మీదుగా ఈ అవార్డు ప్రదానం చేయడం విశేషంగా నిలిచింది. మొల్లేరు పంచాయతీ అభివృద్ధి కోసం కుంజం లక్ష్మి నిరంతరం కృషి చేస్తూ గ్రామ ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేస్తున్నారు. గ్రామంలో తాగునీటి సదుపాయం, రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్ సౌకర్యాల మెరుగుదల వంటి అనేక కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని గ్రామాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న కుంజం లక్ష్మి సేవలను గుర్తిస్తూ ఈ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు కుంజం లక్ష్మిని అభినందించారు. ఆమె నాయకత్వంలో మొల్లేరు పంచాయతీ మరింత అభివృద్ధి సాధిస్తుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి కోసం ఆమె చేస్తున్న సేవలు ఇతర ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు పేర్కొన్నారు. మొల్లేరు పంచాయతీకి మంచి పేరు తీసుకువచ్చేలా కుంజం లక్ష్మి అందుకున్న ఈ అవార్డు గ్రామానికి గర్వకారణంగా నిలిచింది.

## అక్రమ ఆయుధాలపై కఠిన చర్యలు

### సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయండి -- గొలుగొండ ఎస్ఐ రామారావు



**గొలుగొండ మార్చి 08 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయమని గొలుగొండ ఎస్ఐ పి. రామారావు తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఆయుధాలను కలిగి ఉన్నా, రవాణా చేసినా లేదా తయారు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయుధాల చట్టం ప్రకారం ప్రభుత్వ అనుమతి లేకుండా తుపాకులు లేదా ఇతర ఆయుధాలను కలిగి ఉండటం నేరమని స్పష్టం చేశారు. కొంతమంది వేటగాళ్లు జీవనోపాధి పేరుతో నాటు తుపాకులను వాడుతున్నట్లు సమాచారం వస్తోందని, అనుమతి లేని ఏ ఆయుధమైనా చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమంగా నాటు తుపాకుల తయారీ లేదా రవాణా జరుగుతున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అక్రమ ఆయుధాలను కలిగి ఉన్న వారు స్వచ్ఛందంగా సమీప పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని ఎస్ఐ సూచించారు. అక్రమ ఆయుధాల గురించి సమాచారం ఉన్నవారు డైల్ 100 లేదా 112 నంబర్లకు సమాచారం అందించవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## జాతీయ రహదారి భూసేకరణ పై అభ్యంతర అర్జీ



**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి,మార్చి 8, (అఖండ భూమి న్యూస్ ):** మండల పరిధిలోని గూడవల్లి గ్రామంలో జాతీయ రహదారి పక్కన ఉన్న నివాసితులు తమ అభ్యంతరాలు పరిగణలోకి తీసుకోవాలి సోమవారం తాసిల్దార్ సిహెచ్ పద్మావతికి వినతి పత్రం అందజేశారు. గ్రామంలోని గంగోలు కాలువపై ఉన్న వంచెను విస్తరించే క్రమంలో భాగంగా తమ నివాస గృహ సముదాయాలను కోల్పోవాల్సి వస్తుందని బాధితులు తాసిల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. 216 జాతీయ రహదారి పై ప్రస్తుతం ఉన్న ఎనిమిది మీటర్లు వంతెన నిర్మాణం మరో నాలుగు మీటర్లు పెంచుతున్నప్పటికీ కేవలం రహదారికి ఒకవైపు మాత్రమే భూసేకరణ చేపట్టడం తగదని బాధితులు వ్యక్తం చేశారు. ఇది 2013 - 14 భూ సేకరణ చట్టానికి విరుద్ధమని దీనివల్ల తమ వ్యక్తిగత స్వేచ్ఛ స్వతంత్రాలకు భంగం కలిగినట్లు అవుతుందని బాధితులు తాసిల్దార దృష్టికి తీసుకువచ్చారు. ఇదే సమయంలో తాసిల్దార్ మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణ కు సంబంధించి నిబంధనలు మేరకు మాత్రమే జరుగుతుందని మరోసారి పరిశీలిస్తామని ఆమె తెలిపారు. బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మల్లాది రామకృష్ణ. గంటా సత్యనారాయణ, మేకా ఉషారాణి,మేకాగోపికృష్ణ, ఆలపాటి సోమశేఖర్, నారాయణమూర్తి, షేక్ సమీర్ పలువురు పాల్గొన్నారు.

## ఆపద్బాంధవుడిగా ఆదుకున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి



**ఆత్మకూర్, శ్రీశైలంమార్చి 08 (అఖండ భూమి న్యూస్):** ఆత్మకూరు మున్సిపాలిటీ కొత్తపేట కాలానికి చెందిన షేక్ జాబివుల్లా గా/శీ అబ్దుల్ ఖాదర్ గత కొంత కాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. ఆపరేషన్ అనివార్యం కావడంతో ఇప్పటికే ఆర్థిక పరిస్థితి అనుకూలించక ఇబ్బంది పడుతున్న ఆ కుటుంబానికి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అండగా నిలిచారు. వారి దీన స్థితిని అర్థం చేసుకొని తక్షణం స్పందించిన శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి హైదరాబాద్ లోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో ఆపరేషన్ కోసం గాజ కోసం లేటర్ ఇచ్చి ఆపరేషన్ కు అవసరమైన రూ. రూ.1,88,483/- లక్షల ను ప్రభుత్వం తరపున మంజూరు చేయించారు. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులకు శ్రీశైలం నియోజకవర్గ టిడిపి నాయకులు యుగంధర్ రెడ్డి గాజ లేటర్ ను అందజేశారు. తమ ఆవేదనను అర్థం చేసుకొని ఆపరేషన్ కోసం గాజ మంజూరు చేసిన సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, మంజూరు చేయించి ఆదుకున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి వారికి షేక్ జాబివుల్లా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు

# ఉగాది ఏర్పాట్లపై సమీక్షా సమావేశం



**శ్రీశైలం మార్చి 08 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలందర్శనం ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి అన్ని విభాగాలు సమన్వయంతో విధులునిర్వర్తించాలి క్యూకాంప్లెక్సు, క్యూలైన్లలో నిరంతరం మంచినీరు, అల్పాహారం అందజేయాలి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు అన్ని చర్యలు చేపట్టాలి కార్యనిర్వహణాధికారి యం .శ్రీనివాసరావు మార్చి 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జరిగే ఉగాది మహోత్సవాల సందర్భంగా భక్తులు ముందస్తుగానే క్షేత్రాన్నికి విచ్చేస్తున్నారని కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు పేర్కొన్నారు. భక్తులరద్దీని అనుసరించి దర్శనం ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని కార్యనిర్వహణాధికారి సూచించారు. ముఖ్యంగా భక్తులు ఎలాంటి అసౌకర్యానికి లోనుకాకుండా ప్రశాంతంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునే విధంగా దర్శనం ఏర్పాట్లు ఉండాలన్నారు. ఉగాది మహోత్సవాల ఏర్పాట్లను ఈ రోజు 09.03.2026కార్యనిర్వహణాధికారివారు సమీక్షించారు. దేవస్థానం కార్యాలయ భవనములోని సమావేశ మందిరంలో జరిగిన ఈ సమీక్షలో అన్ని విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ ఉగాది మహోత్సవాలలో భక్తులందరికీ గతంలో వలనే శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించడం జరిగిందన్నారు. భక్తుల సౌకర్యార్థమైన ఉత్సవాలకు ముందస్తుగా 10 రోజులపాటు విడతల వారిగా స్పర్శదర్శనం కల్పించడం జరుగుతోందన్నారు. ఈ నెల 6 నుంచి స్పర్శదర్శనం కల్పించబడుతోందన్నారు. 15వ తేదీ వరకు రోజుకు నాలుగు విడతలుగా స్పర్శదర్శనాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా క్యూకాంప్లెక్సు విభాగం, ఆలయ విభాగం పరస్పర సమన్వయంతో భక్తులకు ఇబ్బందులు లేకుండా విడతలవారిగా స్పర్శదర్శనం, అలంకారదర్శనాన్ని కల్పించాలన్నారు. క్యూకాంప్లెక్సు, క్యూలైన్లలో వేచివుండే భక్తులకు నిరంతరం మంచినీరు, అల్పాహారాన్ని అందిస్తుండాలని అన్నప్రసాద వితరణ విభాగాన్ని ఆదేశించారు. క్యూకాంప్లెక్సులోని ఫ్యాన్లు, కూలర్లు సజావుగా పనిచేసేవిధంగా తగు పర్యవేక్షణ చేస్తుండాలని ఎలక్ట్రికల్ విభాగాన్ని ఆదేశించారు. సిబ్బంది అందరు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వర్తిస్తుండాలన్నారు. ఇప్పటికే కార్యాలయ సిబ్బందికి అదనపు విధులను కేటాయించడం జరిగిందని, తదనుగుణంగా అధికారులు, సిబ్బంది అందరు కూడా సమయపాలనతో ప్రత్యేక విధులను నిర్వర్తిస్తుండాలన్నారు. క్యూలైన్ల నిర్వహణలో పోలీసుశాఖ వారి పూర్తి సహాయ సహకారాలు పొందాలని ముఖ్యభద్రతాఅధికారిని ఆదేశించారు. ఉత్సవాలకు కాలిబాట మార్గములో అనగా వెంకటాపురం, నాగలూటి, దామెర్లకుంట్ల, పెద్దచెరువు, మఠంబావి, భీమునికొలను, కైలాసద్వారం మీదుగా క్షేత్రానికి రావడం జరుగుతున్నదన్నారు. ఇప్పటికే పాదయాత్ర భక్తులు శ్రీశైలక్షేత్రాన్ని చేరుకోవడం జరుగుతుందన్నారు. అటవీశాఖ అధికారుల సమన్వయంతో కాలిబాట ఏర్పాట్లను పర్యవేక్షిస్తుండాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా కాలిబాటలో భక్తులకు మంచినీటిని అందించడములో ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. భక్తులరద్దీని దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా ఎటువంటి అంతరాయం లేకుండా నీటిసరఫరాకు అవసరమైన చర్యలు చేపట్టాలని నీటిసరఫరా విభాగాన్ని ఆదేశించారు. కాలిబాట మార్గంలోని నాగలూటి, పెచ్చెర్వు, కైలాసద్వారం మొదలైన చోట్ల మరియు శ్రీశైలక్షేత్ర పరిధిలో పలుచోట్ల భక్తులకు అన్నదానం చేసే దాతలకు దేవస్థానం నుండి అవసరమైన పూర్తి సహాయ సహకారాలను అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉత్సవాలలో క్షేత్రపరిధిలో కూడా పలుచోట్ల భక్తులు అన్నదానం చేస్తుంటారని, అన్నదాన బృందాలన్నింటికి దేవస్థానం తరుపున ఆయా ఏర్పాట్లను చేయాలని ఇంజనీరింగ్ మరియు అన్నప్రసాద వితరణ విభాగాలను ఆదేశించారు. ముఖ్యంగా అన్నదాన ప్రాంతాలలో పైప్ పెండాల్స్, లైటింగు ఏర్పాట్లు ఉండాలన్నారు. ఆలయంలో స్వచ్ఛంద సేవలను అందించే సేవకుల స్వచ్ఛందసేవలను తగు సమన్వయంతో వినియోగించుకోవాలన్నారు.

## పిన్నెల్లి గ్రామంలో శరవేగంగా కొనసాగుతున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు





**మాచవరం మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలో నూతనంగా చేపట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. సుమారు 20 లక్షల రూపాయలతో గ్రామములోని అన్ని వీధుల్లో ఈ సీసీ రోడ్లను నిర్మాణం చేపడుతున్నారు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సహకారంతో సుమారు 60 లక్షల రూపాయలతో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు కూడా చేపడుతున్నామన్నారు పిలవబడ్డ ఈ పిన్నెల్లి గ్రామంలో నేడు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు చేస్తుండటంతో గ్రామస్తులు అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు గత ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఎప్పుడు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోనే ఇక్కడ అభివృద్ధి జరుగుతుందని టిడిపి నాయకులు రామిరెడ్డి అన్నారు అలాగే గ్రామంలో షాదీఖానా నిర్మాణానికి కూడా ఎమ్మెల్యే ప్రత్యేక నిధులు కేటాయించారని టిడిపి నాయకులు తెలిపారు

## అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించిన నాగులపల్లి ధనలక్ష్మి





**గంగవరం, మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం గంగవరం మండలంలోని మొల్లేరు గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందిన తలారి తిరుపతిరావు మరియు రోడ్డు ప్రమాదంలో గాయపడిన వైఎస్సార్‌సీపీ సీనియర్ కార్యకర్త జవ్వాడి సత్తిబాబును వారి నివాసాల్లో కలుసుకుని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మొల్లేరు గ్రామానికి చెందిన తలారి తిరుపతిరావు ఇటీవల డయాలసిస్ చికిత్స పొందిన అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో నాగులపల్లి ధనలక్ష్మి ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి సహానుభూతిని వ్యక్తం చేశారు. అలాగే ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త జవ్వాడి సత్తిబాబును కూడా నాగులపల్లి ధనలక్ష్మి పరామర్శించారు. ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను కలుసుకుని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకుని సాధారణ జీవనానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడూ ముందుండే నాయకత్వాన్ని నాగులపల్లి ధనలక్ష్మి ప్రదర్శిస్తున్నారని కొనియాడారు. ప్రజల సమస్యలపై స్పందిస్తూ అనారోగ్యంతో బాధపడుతున్న వారిని స్వయంగా వెళ్లి పరామర్శించడం ఆమె మానవతా దృక్పథాన్ని తెలియజేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎజ్జు వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ గంగా దేవి, మొల్లేరు సర్పంచ్ కుంజం లక్ష్మి, పిడతమామిడి సర్పంచ్ నేసం మరిడమ్మ, ఎండపల్లి సర్పంచ్ రామలక్ష్మి, కొటికలపూడి రాంబాబు, మాగంటి చక్రి, తుమ్మల చిట్టిబాబు, మేడిశెట్టి శ్రీను, సి హెచ్ గోపాలకృష్ణ, సోషల్ మీడియా ప్రతినిధి తలారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల త్రాగునీటి కష్టాలు తీర్చేందుకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సహకారంతో బోర్ కు శంకుస్థాపన చేసిన బొల్లంరెడ్డి రామకృష్ణ



**కాకినాడ జిల్లా గండేపల్లి మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** ఎండాకాలంలో ప్రజలకు తాగునీటి ఎద్దడి తట్టుకోవడానికి గండేపల్లి గ్రామంలో మంచినీటి చెరువు గట్టుపై బోరు మంజూరు చేయడం జరిగిందని గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ అన్నారు. జగ్గంపేట శాసనసభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ వారి సహకారంతో గండేపల్లి మండలం గండేపల్లి గ్రామంలో బోరు మంజూరైనది అని ఈరోజు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించామని ప్రజల కష్టసుఖాలను గుర్తించి పరిపాలన అందించే వారే ప్రజా నాయకుడని ఆయన మన జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత జ్యోతుల నెహ్రూ అని వారి ఆధ్వర్యంలో రెండు సంవత్సరాల్లోనే ప్రగతి పథంలో నడిపించడం జరిగిందని అన్నారు. గండేపల్లి మండలంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ సహకారంతో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహన్ రావు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు శ్రీకారం చుడుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంటిపూడి రామయ్య,వెంపాటి రాజు, ఆళ్ల సత్తిబాబు, రెడ్డి సుబ్బారావు, పైల వెంకన్న, జల్లూరి ప్రదీప్, పోతుల బుల్లిదొర, చిటికెల కన్నబాబు, మాచిన బాబురావు, కంటిపూడి జిమ్మీ, బోల్లిన వేణు, సుంకవిల్లి హనుమాన్, ముంగర సూర్యరావు, పెనుగాడి నాగరాజు, నాలం వీరబాబు, సుంకవిల్లి శివరామకృష్ణ, కొమ్ముకూరి శ్రీను, గరిగిపాటి రమణ, చిక్కాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర పత్తి సాగుతోనే రైతులకు మేలు

### దేవనకొండలో అవగాహన సదస్సు



**దేవనకొండ, మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రైతు సేవా కేంద్రం ఆర్ ఎస్ కె లో మారి సంస్థ ఆధ్వర్యంలో సుస్థిర పత్తి సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మురళి గారు మాట్లాడుతూ.. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు శిక్షణా తరగతులు, ప్రదర్శన ప్లాట్లు మరియు నీటి కుంటల ఏర్పాటు వంటి సుస్థిర జీవనోపాధి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.అత్యంత విషపూరితమైన మరియు మిశ్రమ పురుగుమందుల వాడకాన్ని తగ్గించాలి. విచక్షణారహిత ఎరువుల వాడకం ఆపి, భూసారాన్ని పెంచే సేంద్రియ పద్ధతులపై మొగ్గు చూపాలి. మందులు పిచికారీ చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా రక్షణ దుస్తులు ధరించాలి.పాత పద్ధతులకు స్వస్తి పలికి, అధిక దిగుబడినిచ్చే నూతన వంగడాలను సాగు చేయాలి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ఉషారాణి, మున్నెమ్మ, అక్బర్ బాషా, జిగీషా మరియు దేవనకొండ - ఆస్పరి మండలాల వి ఏ ఏ లు, డీలర్లు పాల్గొన్నారు. రైతుల సంక్షేమం కోసం అధికారులు, డీలర్లు సమన్వయంతో పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.

## ఆంధ్రప్రదేశ్ లో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ అమలుపై రాజ్యసభలో ప్రశ్నించిన సానా సతీష్ బాబు



**కిర్లంపూడి, మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆంధ్రప్రదేశ్‌లో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) అమలు గురించి రాజ్యసభలో ప్రశ్నించారు.దీనికి సమాధానంగా కేంద్ర గృహనిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపిన వివరాల ప్రకారం 2025--26 కేంద్ర బడ్జెట్‌లో రూ.1 లక్ష కోట్లతో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ఈ నిధి ద్వారా దేశంలోని పట్టణాభివృద్ధి ప్రాజెక్టులకు మద్దతు అందించనున్నారు.ఈ ఫండ్ మూడు ప్రధాన రంగాల్లో ప్రాజెక్టులకు ఉపయోగపడుతుంది. అవి సిటీస్ యాజ్ గ్రోత్ హబ్‌లు, నగరాల పునర్నిర్మాణం,నీరు మరియు పారిశుద్ధ్య రంగం.ఈ పథకం కింద ప్రాజెక్టు వ్యయంలో 25 శాతం వరకు కేంద్రం నిధులు అందిస్తుంది.మిగతా నిధుల్లో కనీసం 50 శాతం బాండ్లు,బ్యాంకు రుణాలు లేదా పీపీపీ విధానంలో సమీకరించాలని ప్రభుత్వం తెలిపింది.ఈ ఫండ్‌కు 2026 ఫిబ్రవరి 13న కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.ప్రస్తుతం అమలు మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.ఈ ప్రశ్న ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని నగరాలు ఈ అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా ఎలా లాభపడతాయో తెలుసుకోవాలని ఎంపీ సానా సతీష్ బాబు కోరారు.

## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య.....!!



**నందికొట్కూరు మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నేడు డోన్ నియోజకవర్గం,కొత్తబురుజు గ్రామానికి విచ్చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా.చంద్రబాబునాయుడుని హెలీప్యాడ్ వద్ద మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,కూటమి నేతలు,అధికారులతో మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికిన నందికొట్కూరు నియోజవర్గం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య

అఖండ భూమి

మంగళవారం 10-03-2026

## గొలుగొండ మండల కేంద్రంలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు ముమ్మరం

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహనదారులకు పోలీసులు సూచనలు



**గొలుగొండ మార్చి 08 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండల కేంద్రంలో సోమవారం పోలీసులు వాహనాల తనిఖీలు ముమ్మరంగా నిర్వహించారు. ఎస్సై పి. రామారావు ఆదేశాల మేరకు ఎఎస్ఐ అప్పారావు ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన ఆర్సీ, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ వంటి పత్రాలు వెంట ఉంచుకోవాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్,రూ.32.40 లక్షల విలువ గల బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం





**ఆలమూరు,మార్చి 9(అఖండ భూమి న్యూస్):**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం,ఆలమూరు పోలీసు స్టేషన్ పరిధిలో రాత్రి వేళల్లో తాళం వేసివున్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యుల అంతరాష్ట్ర దొంగల ముఠాను ఆలమూరు పోలీసులు అరెస్ట్ చేసి భారీ ఎత్తున బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ రాహుల్ మీనా (ఐపీఎస్) వివరాలు వెల్లడించారు. గత ఫిబ్రవరి 14న పెనికేరు గ్రామానికి చెందిన జుత్తుక లక్ష్మీ పార్వతి అనే మహిళ ఫిర్యాదు మేరకు ఆలమూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, పోలీసులు దర్యాప్తు చేపట్టి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో కంచెర్ల జార్జ్ బెన్నీ (22), సన్నపు శ్రీ చరణ్ (20) ఇద్దరూ ఆలమూరు మండలం పెదపళ్ళ గ్రామానికి చెందినవారు కాగా, ఉందుర్తి ఆనంద్ కుమార్ (22) కపిలేశ్వరపురం మండలం తాతపూడి గ్రామానికి చెందినవాడు. నిందితుల వద్ద నుండి పోలీసులు 203.650 గ్రాముల బంగారం, 765 గ్రాముల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకోగా వాటి మొత్తం విలువ సుమారు రూ. 32,40,000/లు ఉంటుందని అంచనా వేశారు. నిందితులలో ఒకరైన జార్జ్ బెన్నీపై గతంలో ఆలమూరు, రావులపాలెం పోలీస్ స్టేషన్లలో దొంగతనం మరియు గంజాయి కేసులు నమోదై ఉండగా, ఆనంద్ కుమార్‌పై కూడా గంజాయి కేసు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఆపరేషన్‌ను సమర్థవంతంగా నిర్వహించిన కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీ మోహన్, రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్, అమలాపురం సిసిఎస్ సిఐ గజేంద్ర కుమార్, ఆలమూరు ఎస్సై నరేష్ మరియు వారి బృందాన్ని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ప్రత్యేకంగా అభినందించారు.

## పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు గొల్లపల్లి...



**యానం మార్చి 08 (అఖండ భూమి న్యూస్):** యానాం టంగుటూరి ప్రకాశంపంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉప ప్రధానోపా ధ్యాయిని(వైస్ ప్రిన్సిపాల్)గా బాధ్యతలు నిర్వహిస్తున్న గాలిదేవర రత్నప్రభ పదవీవిరమణ మహోత్సవంలో యానాం శాసన సభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ రత్నప్రభ సేవలు వెలకట్ట లేనిదని ఎంతమంది విద్యార్థిని విద్యార్థులను ఉన్నత శిఖరాలకు వెళ్లడానికి ఆవిడచేసిన కృషి హర్షించతగినదని, ప్రభుత్వ ఉద్యోగులు ఎల్లప్పుడూ కాలానికి కట్టుబడి ఉంటారని ఉపాధ్యాయ వృత్తి అంటే కత్తిమీద సాము లాంటిందని,మానసిక ఒత్తిడి విద్యార్థులపట్ల ద్యాస అన్నిటికన్నా కళాశాల యొక్కపేరు ప్రఖ్యాతలు కోసం నిరంతరం కృషి చేయాల్సి ఉంటుందని, ఉన్నత విలువలకు నిలువెత్తు ప్రతిరూపం సాటి ఉద్యోగులకు ఆదర్శం విధి నిర్వహణలోనూ కుటుంబ భాధ్యతలను నెరవేర్చుటలోనూరత్నప్రభ ఓర్పు సహనం మాఅందరికీ ఆదర్శమైన మీరు నేడు పదవీ విరమణ చేయుచున్న శుభసందర్భంగా మీ జీవితం ఆయురా రోగ్యాలతో సుఖసంతో షాలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షిస్తూ అదేవుడు ఆశీస్సులు ఎల్లపుడు రత్నప్రభ కుటుంబానికి ఉండాలని సమయం కుదిరితే కళాశాల విద్యార్థిని విద్యార్థులకు రత్నప్రభ వంతు కృషిచేయాలని గొల్లపల్లి తెలిపారు. అదేవిధంగా కళాశాల విద్యార్థులకు లాప్టాప్ లు అతిత్వరలోనే పంపిణి చేయడం జరుగుతుందని గొల్లపల్లి శ్రీనివాస అశోక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పరిపాలన అధికారి శివరాజ్ మీనా తదితరులు పాల్గొన్నారు.

## పి. కోటకొండలో టీమ్ ఇండియా ఘనవిజయంపై హర్షాతిరేకాలు



**దేవనకొండ మార్చి 08 (అఖండ భూమి న్యూస్):** ఆదివారం జరిగిన టీ20 క్రికెట్ మ్యాచ్‌లో భారత్ జట్టు సాధించిన అద్భుత విజయాన్ని పురస్కరించుకుని, కర్నూలు జిల్లా దేవనకొండ మండలం పి. కోటకొండ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.టీమ్ ఇండియా విజయం సాధించిన వెంటనే, గ్రామంలోని ప్రైవేట్ పాఠశాల విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు జాతీయ జెండాలు చేబూని నినాదాలు చేస్తూ గ్రామంలో ఉత్సాహంగా తిరిగారు.టీమ్ ఇండియా ప్రదర్శనపై గ్రామ పెద్దలు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మన క్రీడాకారులు దేశ గౌరవాన్ని నిలబెట్టారని కొనియాడారు.పి. కోటకొండ స్పోర్ట్స్ యూత్ సభ్యులు ఈ వేడుకల్లో చురుగ్గా పాల్గొని, భారత జట్టుకు తమ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ విజయం గ్రామంలోని యువ క్రీడాకారులలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## Sio ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు వేడుకలు



**యర్రగొండపాలెం మార్చి 08 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలో రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా లో ఉపవాసం ఉన్న ముస్లిం మైనారిటీ సోదరులకు, విద్యాశాఖ అధికారులకు, హిందూ సోదరులకు, విలేకరులకు ఎస్ ఐ ఓ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని చాంద్ బాషా (తీవప్రఱశీఖుశ్రీ శీతీస్ఖుఱఅఱఓవతీ, ాఞూ కోస్తాంధ్ర) రియాజ్ (గ్రా= ఉ వీవఞఱఖ కార్యదర్శి, ాఞూ కోస్తాంధ్ర) సఫిఉల్లా ఖాన్ ( జిల్లా అధ్యక్షులు, ాఞూ మార్కాపురం)రసూల్ (జమాత్ ఏ ఇస్లామి హింద్, పట్టణ అధ్యక్షులు) ఇర్ఫాన్ (ాఞూ పట్టణ అధ్యక్షులు) ఆంజనేయులు మల్లు నాయక్ వీరా చారి (చైతన్య స్కూల్ చైర్మన్ ) యాదిద్యా గారు ( గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ కృష్ణ (కృష్ణవేణి స్కూల్, ప్రిన్సిపాల్) షేక్ బాజీ (ప్రెస్ క్లబ్ అధ్యక్షులు) జీ×ఎ,ాఞూ సభ్యులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 5ఖ రన్ లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల....






**యాదగిరిగుట్ట మార్చి 9. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో ప్రజా పాలన 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు నిర్వహించిన 5కే రన్‌లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, యువతతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమాల ద్వారా ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరింత చేరువవుతున్నాయని అన్నారు. ఆరోగ్యం, ఐక్యత, సామాజిక చైతన్యాన్ని పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఆశా భావం వ్యక్తం చేశారు.

## లిబీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో రంజాన్ తోఫాలను అందజేసిన అయిలయ్య, అనిత.





**యాదగిరిగుట్ట మార్చి 9.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో సోమవారం నాడు బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం కుటుంబాలకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ అనితలు తోఫా కిట్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య అనితలు మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనదని అన్నారు. ఉపవాసాలు, ప్రార్థనలు చేసి అల్లాహ్ కృప కోసం ప్రార్థించే పవిత్ర సమయం రంజాన్ మాసం అని చెప్పారు. మన తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలు, అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి సౌభ్రాతృత్వంతో జీవించడం ఎంతో గర్వకారణం అని కొనియాడారు. ముస్లిం సోదరుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు. రంజాన్ సందర్భంగా తోఫా పంపిణీ కూడా అందులో భాగం అని అన్నారు. ముస్లిం కుటుంబాలు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో ఈ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు. అల్లాహ్ ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకుంటున్నారు. ఆలేరు నియోజకవర్గంలోని ప్రతి వర్గం ప్రజల అభివృద్ధి కోసం ఎప్పుడూ మీతోనే ఉంటానని హామీ ఇచ్చారు. రంజాన్ పండుగ మన అందరిలో ప్రేమ, శాంతి, సేవాభావం పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు....

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో వేగం పెంచాలి

24వ డివిజన్‌లో పారిశుద్ధ్య పనులపై డిప్యూటీ మేయర్ ఎంఎస్ఆర్ తనిఖీ

ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు





**మహబూబ్‌నగర్, మార్చి 9. అఖండ భూమి న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నగరంలో అభివృద్ధి, పారిశుద్ధ్య పనులను వేగవంతం చేయాలని మహబూబ్‌నగర్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి (ఎంఎస్ఆర్) పేర్కొన్నారు. సోమవారం నగరంలోని 24వ డివిజన్ మర్లు ప్రాంతంలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. కాలనీల్లో తిరుగుతూ ప్రజలతో ముచ్చటించి, అక్కడి సమస్యలను తెలుసుకున్నారు. డ్రైనేజీలు, చెత్త తొలగింపు, రహదారులు తదితర సమస్యలను స్థానికులు వివరించగా వాటిని వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కఠినంగా ఆదేశించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి డివిజన్‌లో సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు కూడా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ కార్పొరేటర్ జి. రాధ గోవర్ధన్ గౌడ్, 48వ డివిజన్ కార్పొరేటర్ కిషన్ నాయక్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ బీర్ల







**యాదగిరిగుట్ట మార్చి 9 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని దాతర్ పల్లి చెరువులో గోదావరి జలాలకు (గంగమ్మ తల్లికి) సోమవారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతర్ పల్లి గ్రామంలోని పెద్దచెరువు గోదావరి జలాలతో నిండి అలుగు పోస్తున్న సందర్భంగా గంగా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించానని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలుగా ఆలేరు నియోజకవర్గంలోని చెరువులను గోదావరి జలాలతో నింపుతున్నామని తెలిపారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ, నావబ్ పేట, రిజర్వాయర్, తపాస్ పల్లి ప్రాజెక్టుల నుండి అవకాశం ఉంటే ఆలేరు నియోజకవర్గం లోని అన్ని చెరువులు నింపడం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. రైతులకు సంవత్సరం పొడవునా సాగునీరు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని అన్ని చెరువులను నింపడంతో భూగర్భ జలాలు పెరిగి రైతులకు, ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు చెరువులను సంరక్షించుకొని నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, గ్రామస్థులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.....

## నేను తలచుకుంటే వైస్ అయ్యేవాడిని

-అధిష్టానం నిర్ణయాన్ని ధిక్కరించవద్దని ఊరుకున్నా..

-కాటిపల్లి వెంకటరెడ్డి వైస్ అయ్యే వారే కాదు..?




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన మున్సిపల్ వైస్ చైర్మన్ విషయంలో తాను అనుకుంటే వైస్ చైర్మన్ అయ్యేవాడినని ఓ కౌన్సిలర్ చెప్పారు. సోమవారం చాయ్ పే చర్చ లో విలేకరులతో పలు విషయాలు వెల్లడించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రేసులో మొదటి నుంచి 4,5 గురు పోటీపడ్డారన్నారు. హైదరాబాద్ లో శిబిరం నుండి బయలుదేరే సమయంలో సైతం వైస్ చైర్మన్ రేసులో వేరే కౌన్సిలర్ అభ్యర్థులు ఉన్నట్లు చెప్పారు. అయితే ఎన్నికకు కొన్ని గంటల ముందు రేసులో ఉన్నవారు పక్కకు పోయి వైస్ చైర్మన్ గా కాట్ పల్లి వెంకటరెడ్డి పేరును అధిష్టానం ఖరారు చేసి పంపించిందన్నారు. కౌన్సిలర్లు అనుకుంటే అధిష్టానం సూచించిన వెంకట్ రెడ్డి కాకుండా ఇతరులు వైస్ చైర్మన్ అయ్యే వారిని తెలిపారు. కానీ తాము అధిష్టానం మాటకు కట్టుబడి పార్టీ చెప్పిన వ్యక్తిని వైస్ చైర్మన్ గా ఎన్నుకున్నామని చెప్పారు. పార్టీ నాయకులు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిని ఎన్నికల ముందు ప్రకటిస్తే బాగుండెదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ముందే అభ్యర్థిని ప్రకటించడం వల్ల మరిన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కౌన్సిలర్లుగా గెలుపొందే వారనే భావన అందరిలో ఉందన్నారు. అయితే ప్రస్తుతం వైస్ చైర్మన్ ఎంపిక విషయంలో ఎవరికి ఎలాంటి అసంతృప్తి లేదని అందరం కలిసికట్టుగా ఉన్నామన్నారు. విలేకరులతో చెప్పుకొచ్చారు.

## ఆలేరు లో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో ముస్లింలకు రంజాన్ తోఫాలను బీర్ల దంపతులు







**ఆలేరు మార్చి 9. (అఖండభూమి న్యూస్):** ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే రంజాన్ మాసం సందర్భంగా సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో ముస్లిం కుటుంబాలకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ అనితలు తోఫా కిట్స్ ను ముస్లింలకు అందజేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య అనిత మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనదని చెప్పారు. రంజాన్ మాసం సందర్భంగా అల్లాకు ఉపవాసాలు, ప్రార్థనలు చేసి, అల్లాహ్ కృప కోసం ప్రార్థించే పవిత్ర మాసం అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలు, అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి సౌభ్రాతృత్వంతో జీవించడం ఎంతో గర్వకారణం అని తెలిపారు. ముస్లిం సోదరుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందని వివరించారు. రంజాన్ సందర్భంగా తోఫా పంపిణీ కూడా అందులో భాగమేనని అన్నారు. ముస్లిం కుటుంబాలు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో ఈ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అల్లాహ్ ఆశీస్సులు మీ అందరికీ ఉండాలని ప్రార్థించారు. ఆలేరు నియోజకవర్గంలోని ప్రతి వర్గం ప్రజల అభివృద్ధి కోసం ఎప్పుడూ మీతోనే ఉంటానని హామీ ఇచ్చారు. రంజాన్ పండుగ మన అందరిలో ప్రేమ, శాంతి, సేవాభావం పెంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు





**బొమ్మలరామారం మార్చి 9. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో సోమవారం నాడు ఆ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ లు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ ఛైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం తుర్కపల్లి మండలంలోని రుస్తాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ సవిరెడ్డి బాల్ రెడ్డి మరణించిన విషయం తెలుసుకున్న వారు పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న క్యామ....







**ఆలేరు మార్చి 9.(అఖండభూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన అనుగుల బాలమణి రాజుల కూతురి వివాహం సోమవారం నాడు జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి టిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి క్యామ మల్లేశం హాజరై వధూవరులను ఆశీర్వదించి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని ఎమ్ఎమ్ కుంట ఎన్ఎస్ఆర్ నగర్ లో నిర్వహించిన అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడైన శ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోనిమజీద్ పూర్ గ్రామంల,(మహమ్మాయిపురం) శ్రీశ్రీశ్రీ మహమ్మాయి దేవి రథోత్సవం, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని పులిగిల్ల గ్రామానికి చెందినబుగ్గ జయమ్మ పరంధామ మనమడు అద్విక్ బారసాల కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. బొమ్మలరామారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు, ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, సామాజిక వర్గం నేతలు. తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

# మోటార్ సైకిల్‌పై తీసుకెళ్లి దోపిడీ...

నవాబ్‌పేట్ కేసులో నిందితుడికి 2 సంవత్సరాల జైలు శిక్ష

మహబూబ్‌నగర్ స్పెషల్ మొబైల్ కోర్టు తీర్పు

కత్తితో బెదిరించి బీర్ బాటిల్‌తో దాడి చేసి ఆభరణాల దోపిడీ




**మహబూబ్‌నగర్, మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దోపిడీ కేసులో నిందితుడికి మహబూబ్‌నగర్ స్పెషల్ మొబైల్ కోర్టు రెండు సంవత్సరాల కారాగార శిక్ష విధించింది. బాధితురాలిని మోసం చేసి అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి కత్తితో బెదిరించి దాడి చేసి ఆభరణాలు దోచుకున్న ఘటనలో నిందితుడిని దోషిగా తేల్చిన న్యాయస్థానం ఈ మేరకు తీర్పు వెలువరించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నవాబ్‌పేట్ మండలం కుచూర్ గ్రామానికి చెందిన పుంటికూర కర్ణాకర్ రెడ్డి అనే వ్యక్తి 2024 డిసెంబర్ 7న కాకర్లపహాడ్ గ్రామ పరిధిలో బాధితురాలిని ఉడందాపూర్ గ్రామానికి వదిలేస్తానని నమ్మబలికాడు. ఆమెను తన మోటార్ సైకిల్‌పై ఎక్కించుకుని కొంతదూరం వెళ్లిన అనంతరం కాకాజాల గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ కత్తితో బెదిరిస్తూ బీర్ బాటిల్‌తో ఆమె తలపై దాడి చేసి గాయపరిచాడు. అనంతరం ఆమె వద్ద ఉన్న సుమారు 4 గ్రాముల బంగారు నల్లపుసల దండ, సుమారు 20 తులాల వెండి కాళ్ల గొలుసులను దోచుకొని మోటార్ సైకిల్‌పై పరారయ్యాడు. దోపిడీకి గురైన ఆభరణాల విలువ సుమారు రూ. 20 వేలుగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం. 263/2024 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసు విచారణలో భాగంగా పోలీసులు సాక్ష్యాధారాలు సేకరించి నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. అనంతరం కేసు మహబూబ్‌నగర్ గౌరవనీయ స్పెషల్ మొబైల్ కోర్టులో విచారణకు వచ్చింది. కోర్టులో సమర్పించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన న్యాయమూర్తి మొహద్ మునవర్ హుస్సేన్ నిందితుడిని దోషిగా తేల్చారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 309(6) ప్రకారం నిందితుడికి 2 సంవత్సరాల సాధారణ కారాగార శిక్షతో పాటు రూ. 2,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసు దర్యాప్తును మహబూబ్‌నగర్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గాంధీ నాయక్ సమర్థవంతంగా నిర్వహించారు. కోర్టులో ప్రభుత్వ తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్.ఎన్. విశ్వ రేఖ వాదనలు వినిపించారు. ప్రస్తుతం నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా విక్రమ్ ఎస్ఐ విధులు నిర్వహిస్తున్నారు. కేసుకు సంబంధించిన డాక్యుమెంటేషన్ పనులను సీడీఓ ఎం. విజయ్ కుమార్, పీసీ 1095 నిర్వహించారు. ఈ కేసులో నిందితుడికి తగిన శిక్ష విధించబడటంతో న్యాయం జరిగిందని పోలీసులు తెలిపారు. కేసు విచారణలో సమర్థంగా పనిచేసిన పోలీసు మరియు న్యాయశాఖ అధికారులను జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ అభినందించారు.

# పరిసరాల పరిశుభ్రతే ప్రజల ఆరోగ్యానికి పునాది: కలెక్టర్ ఖుష్బూ గుప్తా

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా భూత్పూర్ మున్సిపాలిటీలో పరిశుభ్రత కార్యక్రమాల పరిశీలన

కెజిబివి పాఠశాల సందర్శన... విద్యార్థినుల ఆహారం, ఆరోగ్య పరీక్షలపై ఆరా





**మహబూబ్‌నగర్, మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం భూత్పూర్ మున్సిపాలిటీని ఆమె సందర్శించి పరిశుభ్రత కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలోని పంచవటి హోటల్ ప్రాంతం మరియు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కెజిబివి) ను కలెక్టర్ సందర్శించారు. ఇంటింటి చెత్త సేకరణ విధానం, తడి-పొడి చెత్త వేరు చేసే ప్రక్రియపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఇంటిలోనూ చెత్తను తడి, పొడి అని వేరు చేసి ఇవ్వాలని ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

**కెజిబివి పాఠశాలలో తనిఖీలు**

అనంతరం కెజిబివి పాఠశాలను సందర్శించిన కలెక్టర్ విద్యార్థినులకు అందిస్తున్న ఆహారం నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. వంటశాలను పరిశీలించి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. అన్నం కొంత మెత్తగా ఉండటం గమనించిన ఆమె వంట సిబ్బందికి వంట సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మెనూ ప్రకారం పోషకాహారంతో కూడిన భోజనం విద్యార్థినులకు అందించాలన్నారు. పాఠశాలలో పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని, ముఖ్యంగా మరుగుదొడ్లు, మూత్రశాలలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.

**పదో తరగతి విద్యార్థినులకు సూచనలు**

పదో తరగతి విద్యార్థినులతో మాట్లాడిన కలెక్టర్ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పరీక్షలపై ఆందోళన చెందకుండా క్రమంగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థినులను ప్రోత్సహించారు. ఏ సబ్జెక్టులోనైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులు వెంటనే నివృత్తి చేయాలని సూచించారు.

**ఆరోగ్య పరీక్షలపై ఆరా**

పాఠశాలలో రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం ద్వారా విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న తీరు కలెక్టర్ పరిశీలించారు. కెజిబివిలో మొత్తం 270 మంది విద్యార్థినులు ఉన్నట్లు స్పెషల్ ఆఫీసర్ తెలిపారు. ప్రతిరోజు సుమారు 70 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని వైద్యాధికారులు వివరించారు. అందరికీ పరీక్షలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థినుల హిమోగ్లోబిన్ స్థాయిలను కూడా ఆమె పరిశీలించారు. హిమోగ్లోబిన్ తగ్గితే బలహీనత, నీరసం వస్తాయని పేర్కొంటూ, హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్న విద్యార్థినులు పోషకాహారం తీసుకోవాలని సూచించారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం వద్దు

పెండింగ్ దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

-- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

119 దరఖాస్తులు స్వీకరణ




**మహబూబ్‌నగర్, మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు ఎంతో నమ్మకంతో తమ సమస్యల పరిష్కారం కోసం వస్తారని, వారి ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తుపై బాధ్యతతో స్పందించి ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 119 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడం అధికారుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తును అధికారులు జాగ్రత్తగా చదివి, అందులో పేర్కొన్న సమస్యలను పూర్తిగా అర్థం చేసుకుని అవసరమైన విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒక శాఖకు సంబంధించిన సమస్యను అర్థం చేసుకోకుండా మరో శాఖకు పంపించడం సరైన విధానం కాదని ఆమె స్పష్టం చేశారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించి స్పష్టమైన నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

**పెండింగ్ దరఖాస్తులపై కలెక్టర్ ఆరా**

మున్సిపాలిటీలు, పంచాయతీరాజ్, అటవీ శాఖ, డీఆర్‌డీఏ, ప్రణాళిక శాఖ, గనుల శాఖ, భూ సేకరణ విభాగాలకు చెందిన అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ వివరణ కోరారు. వచ్చే వారంలోపు అన్ని పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి, గత వారం అందిన దరఖాస్తులు, పరిష్కరించినవి, ఇంకా పెండింగ్‌లో ఉన్నవి వంటి వివరాలతో సమగ్ర నివేదికను నిర్దిష్ట నమూనాలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

**99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికపై సమీక్ష**

అనంతరం 99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామ పంచాయతీ, మండల, మున్సిపాలిటీ, జిల్లా స్థాయిలో రోజువారీ షెడ్యూల్ ప్రకారం ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొనే విధంగా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ప్రతి రోజు నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు, వివరాలను కార్యక్రమం అనంతరం జిల్లా అధికారుల వాట్సాప్ గ్రూపులో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో నోడల్ అధికారిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్యవేక్షిస్తారని, పంచాయతీ స్థాయిలో జిల్లా పంచాయతీ అధికారి పర్యవేక్షణ చేస్తారని తెలిపారు.

**కలెక్టర్‌కు సన్మానం**

ఇదిలా ఉండగా నూతన జిల్లా కలెక్టర్‌ను జిల్లా సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు జగపతి రావు, ఎం. బాలయ్య, అశోక్ కుమార్, నాగభూషణం, కోటి రెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలుసుకుని పూలగుచ్ఛాలు అందజేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, జెడ్పీసీఈఓ, ఇన్‌చార్జి డీపీఓ వెంకట్ రెడ్డి, డీఆర్‌డీఓ నర్సింహులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కార్మిక సంక్షేమ రంగాలను నిర్వీర్యం చేస్తున్న సింగరేణి యాజమాన్యం

ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటస్వామి

సింగరేణి యాజమాన్యం బెల్లంపల్లి సూపర్ బజార్ గోదాంని మూసివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్న ఏఐటియుసి



**బెల్లంపల్లి మార్చి09(అఖండ భూమి న్యూస్):** సింగరేణి యాజమాన్యం కార్మిక సంక్షేమ రంగాలకు పెద్దపీట వేస్తున్నట్లుగా బొల్లో ప్రచారం చేస్తూ పరోక్షంగా విద్యుత్,మంచినీటి సరఫరా లో మెడికల్ సదుపాయం కల్పించడంలో కార్మిక వాడల్లో పరిశుభ్రత కోటర్ల రిపేర్ లో అలసత్వాన్ని ప్రదర్శిస్తూ మురికి కాలువలు రోడ్లు నిర్మించడంలో కపటనాటక మాడుతూ కార్మిక వర్గానికి ద్రోహం చేస్తున్నారు దీంట్లో బాంగనే చివరికి సింగరేణి అధికారులు నిసిగుగా సింగరేణి సూపర్ బజార్లను ఎత్తివేస్తూ ఇప్పటికే గోలేటి మాదారం బెల్లంపల్లి మరికొన్ని ఏరియాలలో సింగరేణి సూపర్ బజార్లను మూసివేస్తూ బెల్లంపల్లి రీజన్లో ఉన్న సూపర్ బజార్ గోదామును మూసి వేయడం వల్ల సింగరేణి కార్మికులకు డ్యూటీ సమయంలో బొగ్గు గనులుడ డిపార్ట్మెంట్ల పై ఉన్న క్యాంటీన్లకు సరఫరాను నిలిపివేయడం అత్యంత బాధాకరం కార్మికులకు అల్పాహారం సరఫరా చేసే క్యాంటీన్ల యాజమాన్యం ఇస్తున్న మెనూ ప్రకారం కొన్ని సామాన్లు ఒకే నెల ఒక్కసారి తీసుకోవడం వల్ల సామాన్లు దెబ్బతినే పరిస్థితి ఉంది ఇప్పుడు బెల్లంపెల్లి నుండి తరలించిన సూపర్ బజార్ శ్రీరాంపూర్ ఏరియా నుండి మందమారి బెల్లంపల్లి వరకు 8 క్యాంటీన్లలో ఒకేసారి తేవడం వల్ల వస్తువులు దెబ్బతిని క్వాలిటీ పడిపోయి కార్మికులకు ఇబ్బంది జరుగుతుంది. అలాగే సామాన్లు తేవడానికి ఇంతవరకు ట్రాన్స్పోర్ట్ బిల్లు కూడా ఇవ్వకుండా సరఫరా చేసే బాధ్యులైన వారిపై ఆర్థిక భారం పడుతుంది. కావున యాజమాన్యం ఇట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని బెల్లంపల్లిలో ఉన్న సింగరేణి సూపర్ బజార్లు యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. పరిస్థితి దయనీయంగా తయారు చేయడం కార్మికుల పట్ల యజమాన్యానికి ఉన్న సవితల్లి ప్రేమ కళ్ళకు కట్టినట్లుగా కనబడుతుంది. తక్షణమే సింగరేణి యజమాన్యం సింగరేణి సూపర్ బజార్లను ఆధునికరించి గనులపై ఓసీలలో డిపార్ట్మెంట్లపై సరఫరా అవుతున్న బెల్లంపల్లి గోదామును తక్షణమే ప్రారంభించాలని మాదారం గోలేటి బెల్లంపల్లి ప్రాంతంలో సింగరేణి సూపర్ బజార్లను వెంటనే ప్రారంభించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేస్తుంది. యజమాన్యం ఇట్టి విషయంలో ఎలాంటి జాప్యం జరిగిన గుర్తింపు సంఘం నాయకత్వంలో జరిగే ఆందోళన పోరాటాలకు సింగరేణి యాజమాన్యం బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరిస్తున్నాం అలాగే రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరురు...



# దేవాలయ భూములపై సౌర ప్రాజెక్ట్ వివాదం

తెలంగాణ ప్రభుత్వానికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశం....

**హైదరాబాద్, మార్చి 9. ప్రతినిధి కళ్లెం బాలకృష్ణ మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం బిజిలాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాలకు చెందిన ఎండోమెంట్ భూములను సౌర విద్యుత్ ప్రాజెక్ట్ కోసం వినియోగించడాన్ని సవాలు చేస్తూ గ్రామానికి చెందిన, అన్నపూసల మహేష్, న్యాయవాది వనం శ్రీకాంత్ గారిచే పిటిషన్ దాఖలు చేయడం జరిగింది , దాఖలైన డబ్ల్యూ. పీ. 6669/2026 ను తెలంగాణ హైకోర్టు సోమవారం విచారించింది. కేసులో ఉన్న అత్యవసర పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులకు త్వరితగతిన కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది. పిటిషనర్ల తరఫున వాదనలు వినిపిస్తూ, దేవాలయాలకు చెందిన ఎండోమెంట్ భూములను సౌర విద్యుత్ ప్లాంట్ కోసం లీజుకు ఇవ్వడం ఎండోమెంట్స్ చట్టం మరియు రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధమని న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. బిజిలాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాలకు చెందిన భూములను సౌర ప్రాజెక్ట్ కోసం వినియోగించేందుకు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని పిటిషనర్లు కోరారు. పిటిషనర్ల తరఫున సీనియర్ కౌన్సిల్ శ్రీ బ్రహ్మదండి రమేష్ , పిటిషనర్ కౌన్సిల్ వనం శ్రీకాంత్, వాదనలు వినిపించగా, ఆయనకు తోడుగా న్యాయవాదులు పీ. రాధిక శర్మ, బి. శివప్రసాద్, రామకృష్ణ కులకర్ణి హాజరయ్యారు. వాదనలు విన్న అనంతరం హైకోర్టు ప్రభుత్వం త్వరగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది అని న్యాయవాది శ్రీకాంత్ పత్రికముకంగా తెలియజేసారు.

# అన్ని రంగాలలో మహిళల పాత్ర కీలకం

మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు, వేధింపులు తదితర ఘటనల నివారణకు చర్యలు తీసుకోవాలి....

అన్ని రంగాలలో మహిళలకు సమాన హక్కులు కల్పించాలి....

పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు వినోద డిమాండ్....



**యాదగిరిగుట్ట మార్చి 9. (అఖండభూమి న్యూస్):** మానవ సమాజంలో మహిళల పాత్ర ప్రారంభ దశ నుండి నేటి వరకు మానవ పురోగతికి, సమాజ అభివృద్ధికి ఎంతో గొప్పదని పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు బేజాడి వినోద అన్నారు. ఆదివారం రాత్రి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని కాచారం గ్రామంలో నిర్వహించారు. నేటి కంప్యూటర్ కాలంలో కూడా దేశవ్యాప్తంగా, పంచవ్యాప్తంగా మహిళలపై నిత్యం అనేక రకాల అఘాయిత్యాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి 30 సెకండ్లకు ఒక మహిళపై ఏదో ఒక అఘాయిత్యం జరగడం అత్యంత హేయనీయమని అన్నారు. ఎన్ని చట్టాలు తెచ్చినా వాటి అమలులో పాలకులు, సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వలనే ఇలాంటి సంఘటనలు నిత్యం జరుగుతున్నాయని ఆరోపించారు. పాలక ప్రభుత్వాలు మహిళా సాధికారిక సాధిస్తామని, పిల్లలను అన్ని రంగాలలో పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తామని, మహిళలపై జరుగుతున్న అనేక రకాల నేరాలను అరికట్టేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటనలలో, సామాజిక మాధ్యమాలలో ప్రగల్బాలు పలుకుతున్నారే తప్ప ఆచరణలో మహిళలకు భద్రత కల్పించడంలో, మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ప్రయత్నించడంలో పూర్తిగా వైఫల్యం చెందాలని చెప్పారు. మహిళల హక్కుల కోసం సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు సుంచు వినోద, ఇప్ప యాదమ్మ, బేజాడి లక్ష్మి, సుంచు విమలమ్మ, నాలపట్ల భాగ్య, ఓగ్గు లత, ఎండి సర్దార్ బి, బండారు రాణి, విద్యార్థులు తేజ, సహస్ర, ఉర్విజ, రశ్మిత, స్ఫూర్తి, సాన్విక, తదితరులు పాల్గొన్నారు....

# రాజమౌళి మరణం కమ్యూనిస్టు, వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ...





**వరంగల్ మార్చి 9.(అఖండభూమి న్యూస్):** ఉమ్మడి వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని గంగాదేవి పల్లి గ్రామాన్ని దేశంలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దిన గ్రామ మాజీ సర్పంచ్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కోసం రాజమౌళి గుండెపోటుతో మరణించడం బాధాకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. సోమవారం ఉదయం ఆయన పార్టీ నాయకులకు కలిసి రాజమౌళి నివాసానికి వెళ్లి, ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి, భౌతిక దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఆశయాలకు కట్టుబడిన రాజమౌళి సర్పంచుగా అవకాశం వస్తే ప్రపంచ దేశాలను ఆకర్షించేలా అభివృద్ధి చేసి, పాలక ప్రభుత్వాలకు చేతకాని పాలనను అందించి, కమ్యూనిస్టుల గొప్పతనాన్ని చాటిచెప్పిన మహనీయులు అని కొనియాడారు. ఆయన మరణం కమ్యూనిస్టు, వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు, నేటి యువత కంకణ బద్ధులై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య, ఎండి అబ్బాస్, రాష్ట్ర నాయకులు టీ స్కైలాబ్ బాబు, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, రాజమౌళి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు కలవకుండా పైప్ లైన్ నిర్మాణం చేపట్టాలి

ప్రజల డిమాండ్...





**ఆలేరు మార్చి 9. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల నుండి జూనియర్ కళాశాల వరకు నిర్మిస్తున్న వాటర్ పైప్ లైన్ ఏర్పాటు సందర్భంగా తీసిన మట్టి రోడ్డుపై వదిలేయడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పట్టణవాసులు ఆరోపిస్తున్నారు. వెంటనే మున్సిపల్ చైర్మన్, పాలకవర్గం, కమిషనర్, అధికార వర్గం రోడ్డుపై వచ్చిన మట్టిని సదర్ గుత్తేదారుతో శుభ్రం చేయించాలని కోరారు....

# ప్రతి కుటుంబానికి బలమైన ఆహారం మహిళలు

మహిళ శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ప్రమీల..






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 09 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ ఫోర్ట్ అండ్ విలేజ్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉత్తమ ప్రతిభ కనబరిచి వివిధ రంగాల్లో విశిష్ట కృషి చేస్తున్నటువంటి మహిళలను సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ప్రమీల మాట్లాడుతూ ఈ ప్రపంచంలో ప్రతి కుటుంబానికి, ప్రతి సమాజానికి బలమైన ఆధారం మహిళ. తల్లి, అక్క, చెల్లి, భార్య అనే రూపాల్లో మహిళ మన జీవితంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది అని అన్నారు. మహిళలు కేవలం కుటుంబాన్ని మాత్రమే కాకుండా సమాజాన్ని కూడా ముందుకు తీసుకెళ్తున్నారు. విద్య, వైద్యం, రాజకీయాలు, వ్యాపారం వంటి ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను నిరూపిస్తున్నారు అని అన్నారు. మహిళలకు గౌరవం ఇవ్వడం అంటే మన సంస్కృతికి గౌరవం ఇవ్వడం. మహిళల సాధికారతతోనే సమాజం మరింత అభివృద్ధి చెందుతుంది. అందుకే మనం మహిళలకు సమాన అవకాశాలు కల్పించి, వారి ప్రతిభను ప్రోత్సహించాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ దోమకొండ శోభారాణి, కామారెడ్డి సిడిపిఓ పద్మ, ప్రియాంక , ట్రాంజెండర్ దీప్తి , మాజీ సర్పంచ్ నల్లపు అంజలి , టీచర్ శ్రీదేవి , దోమకొండ ట్రస్ట్ ప్రతినిధులు గణేష్ యాదవ్ ,వెంకటలక్ష్మి, వినయ్ ,కల్పన వివిధ శాఖల్లో పనిచేస్తున్న మహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో బెల్లంపల్లి విద్యార్థుల ప్రతిభ



**బెల్లంపల్లి మార్చి09(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ (బాలికల) కో-ఎడ్యుకేషన్ పాఠశాల,సీఓఈ పాఠశాల విద్యార్థులు మహబూబాద్ జిల్లాలో జరిగిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జరిగిన అండర్-14 రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలలో జడ్పీహెచ్ఎస్ (బాలికల) కో-ఎడ్యుకేషన్ పాఠశాల 8వ తరగతి విద్యార్థులు ఎం.తనిష్క్,విష్ణులు పాల్గొన్నారు. మొత్తంగా రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మొదటి బహుమతి గెలుపొందడం జరిగింది. పాఠశాల విద్యార్థులను ప్రిన్సిపాల్,పీఈటి కోచ్ రవి వారిని అభినందించారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559